తాగుడుకు బానిసై అప్పులు చేసి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

తాగుడుకు బానిసై అప్పులు చేయడంతో.. కుటుంబ కలహాలు మొదలై ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండల పరిధిలోని చింతమడక గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతమడక గ్రామానికి చెందిన పెద్దెల్లి నరసింహులు(38) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కాగా ఈ మధ్య కాలంలో తాగుడుకు బానిసయ్యాడు. ఈ క్రమంలో అప్పులు చేస్తూ విపరీతంగా తాగడం మొదలుపెట్టాడు. దాంతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో శనివారం ఉదయం కూడా తాగుడు మానేయమని భార్య నిలదీయడంతో చిన్న గొడవ జరిగింది. దాంతో అతడు ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. ఉదయం వెళ్లిన వ్యక్తి సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా.. వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు చున్నీతో ఉరి వేసుకుని కనిపించాడు. తాగుడుకు బానిసై అప్పులు చేసి తన భర్త చనిపోయాడని.. ఎటువంటి అనుమానం లేదని భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

సోమవారం | 07 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

మల్లన్నను దర్శించుకున్న అడిషనల్ కమిషనర్

నవతెలంగాణ-కొమురవెల్లి



రాష్ట్ర దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కే. జ్యోతి ఆదివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదం, శేష వస్త్రము , మల్లన్న ప్రతిమను అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో రామాంజనేయులు, ఏఈఓ బుద్ది శ్రీనివాస్, సూపరిండెంట్‌లు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి
- మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి
- ప్రజా సమస్యల పరిష్కారంకై ఉద్యమలకు సిద్ధం కావాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లాలో అర్హు లైన పేదలందరికి ఇండ్ల స్థలా లు, ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఆదివారం సదాశివపేట మండలంలో జరిగిన సమావేశంలో జయరాజు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదాశివపేట పట్టణంలో అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి పేదలకు ఇచ్చిన హామీ నెరవేర్చలన్నారు. జిల్లాలో పూర్తి చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబంకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చినా నేటికీ నేర వేరలేదని విమర్శించారు. అద్దెలు కట్టలేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.. అదేవిధంగా అర్హులైన పేదలందరికి ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, బియ్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలని డిమాడ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఏరియా కార్యదర్శి ప్రవీణ్, మండల నాయకులు రమేష్ గౌడ్, ఏషోబు, భూషణం,అనిల్, ఖయ్యున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలి

- మీ సంతకాలు ఆటోగ్రాఫ్‌లవ్వాలి
- సిబిఐ మాజీ జెయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ
- ముత్తంగి కృష్ణవేణి పాఠశాలకు రాష్ట్రస్థాయి ఎక్స్ ఫ్లోరా అవార్డుల పంట





నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రతి విద్యార్థి ఓ లక్ష్యంతో చదివి రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. రవీంద్ర భారతిలో జరిగిన ఎక్స్ ప్లోరా ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎక్స్ ఫ్లోరా అవార్డుల కార్యక్రమంలో మండలంలోని ముత్తంగి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి 11 అవార్డులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఓ లక్ష్యం ఏర్పర చుకొని ఇష్టంతో చదవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రధానంగా మూడు గుర్తుంచుకోవాలని ఈ తల్లిదండ్రులు మిమ్ములను చూసి గర్వపడేలా ఎదగాలని, చదువుకున్న స్కూలు, కళాశాలకే అతిథిగా వెళ్లాలని, మీ సంతకాలు ఆటోగ్రాఫ్ అవ్వాలనే గోల్స్‌తో చదవాలన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వారిని ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. ముత్తంగి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులు, రీజియన్ స్థాయిలో 9 అవార్డులు జెడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా విద్యార్థులు అందుకున్నారు. కృష్ణవేణి విద్యాసంస్థలు, మాస్టర్ మైండ్స్, నారాయణ పాఠశాల చైర్మన్లు రాజు సంగాని, కల్యాన్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ విశ్వం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దంపతుల హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

- వివరాలు వెల్లడించిన ఏసీపీ



నవతెలంగాణ-నంగునూరు: నంగునూరులో మూడ్రోజుల క్రితం జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసులో ముగ్గురి నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సిద్దిపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) మధు ఈ మేరకు ఆదివారం విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన పసుపుల సంపత్(32), మాలోతు రాజు(30), మాలోతు శ్రీకాంత్ (26) మద్యం సేవించడంతో పాటు చెడు అలవాట్లకు బానిసల య్యారు. వారిపై గతంలో కూడా పలు దొంగతనం కేసులు నమోదయ్యాయి. అయితే జల్సాలకు డబ్బులు సరిపోకపో వడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా నంగునూరు గ్రామ శివారులో వ్యవసాయ పొలం వద్ద ఒంటరిగా నివాసం ఉంటున్న వృద్ధ దంపతులు ఆవుల కొమరయ్య, భూదవ్వ దగ్గర దొంగతనం చేయాలనుకున్నారు. పథకం ప్రకారం ఈనెల 2న ముగ్గురు నిందితులు కలిసి రెండు పల్సర్ బైక్‌ల మీద ఆ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. మాలోతు శ్రీకాంత్‌ను రోడ్డు పై కాపలా పెట్టి.. పసుపుల సంపత్, మాలోతు రాజు ఇద్దరు కలిసి వ్యవసాయ క్షేత్రం లోపలికి వెళ్లారు. కంప్రెసర్ పనికి ఉపయోగించే కట్టర్‌తో వెంటిలేటర్ ఇనుప జాలిని కింది వైపునకు కత్తిరించారు. రాజు లోపలికి దిగి గది తలుపును తెరవడంతో సంపత్ లోపలికి వెళ్లాడు. ఆ ఇద్దరి చప్పుడు విని వృద్ధ దంపతులు నిద్ర లేచారు. కాగా భూదవ్వ వద్ద ఉన్న చెవి కమ్మలను, చెవి మాటీలను.. కొమురయ్య దగ్గర ఉన్న వెండి మొలతాడును ఇవ్వాలని బెదిరించగా.. వారు ప్రతి ఘటించారు. అలాగే నిందితులను ఆ దంపతులు గుర్తు పట్టారు. దాంతో పోలీసులకు, వారి కుమారుడికి చెబుతారనే భయంతో సంపత్ భూదవ్వ తల పట్టుకొని మంచానికి కొట్టి, గొంతు పిసికి, అక్కడే ఉన్న సిమెంట్ ఇటుకతో చాతిమీద కొట్టడంతో ఆమె చని పోయింది. మాలోతు రాజు కొమురయ్యను రుమాలుతో మెడకు వేసి ఊపిరి ఆడకుండా చేసి హతమార్చాడు. అనంతరం వారి దగ్గర ఉన్న బంగారం, వెండి ఆభరణాలను తీసుకుని అక్కడి నుండి నిందితులు పారిపోయారు. దొంగిలించిన సొమ్మును అమ్మి ముగ్గురు పంచుకొన్నారు. అయితే కేసు పరిశోధనలో భాగంగా ఆదివారం సిద్దిపేట రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి బద్దిపడగ వెళ్లారు. ముగ్గురు నిందితులు బద్దిపడగ బస్టాండ్ వద్ద పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా వృద్ధ దంపతులను చంపి బంగారు వెండి ఆభరణాలు దొంగలించినట్లు నేరం ఒప్పుకున్నారు. నిందితుల వద్ద మూడు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్ళు, వెండి మొలతాడు, రూ.30,800ల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాంతో నిందితులను అరెస్టు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు పంపినట్టు ఏసీపీ మధు వివరించారు. ఈ కేసును ఛేదనలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్ఐ అసీఫ్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది కీలకపాత్ర వహించారని తెలిపారు. గ్రామాల్లో, గ్రామ శివారు ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే రక్షణగా నిలుస్తాయన్నారు. సీసీ కెమెరాలు పెట్టుకోవాలని ప్రజలకు సూచించారు.

కిలోమీటర్ నర రోడ్డు పెండింగ్



ప్రభుత్వం స్పందిస్తే రోడ్డుతో ప్రయోజనం

- 24 కిలోమీటర్ల రోడ్డు ప్రయాణానికి బ్రేకు

నవతెలంగాణ-గజ్వేల్

కిలోమీటర్ రోడ్డు పెండింగ్లో పడి, 23 కిలోమీటర్ల రోడ్డు ప్రయాణానికి బ్రేక్ పడింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టూ 24 కిలోమీటర్ల రింగురోడ్డుకు గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి రోడ్డు పనులను 22.5 కిలోమీటర్ల రోడ్డు వరకు ఆర్ అండ్ బి అధికారులు పూర్తి చేశారు. వివరాల్లోకి వెళ్తే...కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్ చుట్టూ 24 కిలోమీటర్ల రింగ్ రోడ్డు ఏర్పాటుకురూ రూ.220 కోట్ల నిధులు విడుదల చేసి 2015లో పనులు ప్రారంభించారు. 16 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాక కోర్టు కేసులు ఇతర కారణాలతో ఆ రోడ్డు పనులు నిలిచిపోయాయి. సుమారు 50 శాతం వరకు నిధులను ఖర్చు చేసిన ఆ కాంట్రాక్టర్ తిరిగి పనులు చేయలేనని వెళ్లిపోయారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ రింగ్ రోడ్డు వదిలేసి వెళ్లిపోయారు. 2018లో డిసెంబర్ 2021 వరకు ఆ రోడ్డు గురించి పట్టించుకోలేదు. స్థానిక మీడియా అనేకసార్లు రింగ్ రోడ్డు పూర్తి చేయాలని అనేక కథనాలు అందించింది. అందులో 'నవ తెలంగాణ' మరింత ముందుకు వెళ్లి సమస్యను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చింది. కొత్త కాంట్రాక్టర్‌తో 2022 జనవరిలో రూ.118 కోట్లతో తిరిగి టెండర్ వేయించారు. పనులు శరవేగంగా చేసే విధంగా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 24 కిలోమీటర్ల రోడ్డు నిర్మించాలని ప్రతిపాదించిన ప్రభుత్వం పనులు 22.5 కిలోమీటర్ల రోడ్డును పూర్తి చేసింది.



శిలాఫలకంపై పేర్ల కోసం

ఎన్నికలు రావడంతో శిలాఫలకాలపై తమ పేర్లు ఉండాలని గత ప్రభుత్వం హడావుడిన రోడ్డు పూర్తి కాకముందే 2023 అక్టోబర్ 3వ తేదిన అప్పటి మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా రోడ్డును ప్రారంభించారు. రింగ్ రోడ్డు పూర్తికాకముందే రోడ్డు ప్రారంభం చేస్తున్నారని అప్పట్లో విమర్శలు కూడా వచ్చాయి. వాటిని పట్టించుకోని గత ప్రభుత్వం శిలాఫలకలపై పేర్ల కోసం తహతహలాడి ప్రారంభించింది. ఆ తర్వాత అధికారం కాంగ్రెస్ పార్టీకి రావడంతో రోడ్డు పెండింగ్లో పడ్డది. ధర్మ రెడ్డిపల్లి-జాలిగామ గ్రామాల మధ్యన గజ్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే బ్రిడ్జి పెండింగ్లో ఉండటం వల్ల రోడ్డు పూర్తి కాలేకపోయింది. ఆరు నెలల క్రితం ఈ రోడ్డు పనులను రైల్వే అధికారులు ప్రారంభించారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి. ఇక మిగిలింది కిలోమీటర్ నర రోడ్డు. సంగాపూర్ గజ్వేల్ మధ్యన పాత ఆర్డిఓ కార్యాలయం వద్ద కోర్టు కేసు మూలంగా నిలిచిపోయింది. రామచంద్రం అనే రైతు రింగ్ రోడ్డును వ్యతిరేకించి కోర్టుకు వెళ్లారు. రూ 10 కోట్ల విలువైన భూమిని తాను ఇవ్వలేమని రైతు కుటుంబ సభ్యులు అధికారులకు తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుతో మూడు నాలుగు సార్లు ఆర్డీఓతో కలిసి సమావేశం నిర్వహించగా, భూమికి భూమి ఇవ్వాలని రైతు కోరారు. భూమికి భూమి ఇవ్వలేమని పరిహారం పెంచుతామని అధికారులు చెబుతున్నారు.

రింగ్ రోడ్డు పూర్తయితే..

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్డు పూర్తయితే గజ్వేల్ పట్టణం నుంచి వెళుతున్న భారీ వాహనాలు రింగ్ రోడ్డు మీదుగా వెళ్లే అవకాశం ఉంటుంది. గజ్వేల్‌కు ట్రాఫిక్ తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు. ఇటీవల వాహనాల రాకపోకలు పెరగడంతో, రోడ్డు ప్రమాదాలు జరిగి ఐదుగురు మృతి చెందారు. సూర్యాపేట, భువనగిరి, సంగారెడ్డి, మహారాష్ట్ర వరకు గజ్వేల్ రోడ్డు మీద భారీ వాహనాలు వెళుతున్నాయి. రింగ్ రోడ్డు పూర్తయితే వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలు శ్రీగిరిపల్లి, ధర్మ రెడ్డిపల్లి, కోమటిబండ, ప్రజ్ఞాపూర్ పీవీ కాలేజీ, క్యాసారం తదితర సర్కిల్ వద్ద వాహనాలు విడిపోయి ఎక్కడి ప్రాంతాలకు వెళ్లే వాహనాలు అక్కడికి వెళతాయి. గజ్వేల్ పట్టణానికి ఎలాంటి వాహనాలు వచ్చే అవకాశం ఉండదు. కేవలం పట్టణానికి సంబంధించిన వాహనాలు, ఆర్టీసీ బస్సులు మాత్రమే గజ్వేల్ లోపలికి వస్తాయి. ప్రమాదాలు, ట్రాఫిక్ పూర్తిగా తగ్గిపోతుంది.

సీపీఐ (ఎం) చొరవతో కదిలిన యంత్రాంగం

మున్సిపల్ చుట్టూ రింగ్ రోడ్డు పూర్తి చేయాలని ఈ 15 నెలల కాలంలో కలెక్టర్. ఆర్డీవోలకు అందించారు. ఒకటి రెండుసార్లు రింగ్ రోడ్డు నిలిచిపోయిన చోట నిరసన తెలిపారు. రైతుకు భూమికి భూమి ఇవ్వడమా లేదా మార్కెట్ రేటు చెల్లించడమా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రింగ్ రోడ్డు పూర్తి చేసి ప్రమాదాలు ట్రాఫిక్ తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. దీంతో ప్రభుత్వంలో కొంత కదిలిక వచ్చింది.

భూమికి భూమి ఇవ్వాలి

రైతు రామచంద్రం

గజ్వేల్ రింగ్ రోడ్డుభూమి ఇవ్వాలంటే తన బతుకుదెరువు పోతుంది. రోడ్డుకు భూమి ఇచ్చి నేను ఎలా బతకా లి. నా భార్యపిల్లలు ఏం కావాలి భూమికి భూ మి తనకు ఇవ్వాలి. అప్పుడు ఆలోచన చేస్తాం.



గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

కలెక్టర్‌తో మాట్లాడి భూమికి భూమి ఇప్పిస్తా

గజ్వేల్ మున్సిపల్ చుట్టు 24 కిలోమీటర్ల రోడ్డులో భాగంగా 22.5 కిలోమీటర్ల రోడ్డు పూర్తి కావస్తుంది. మరో కిలోమీటర్‌న్నర రోడ్డుకు సంబంధించిన భూమి సంగాపూర్ రామచంద్రం రైతు వద్దనే ఉన్నది. దీంతో ఆ రోడ్డు నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. రైతు ముందుకు వస్తే ఆయన కోరుకునే చోట భూమి కేటాయిస్తాం.



సీపీఐ (ఎం) నాయకులు ఎల్లయ్య

రైతుకు న్యాయం జరగాలి

గజ్వేల్ రింగ్ రోడ్డులో భూమి కోల్పోతున్న రైతు రామచంద్రంకు న్యాయం జరగాలి. రైతుకు అండగా నిలుస్తాం. భూమికి భూమి ఇవ్వాలి. లేదా మార్కెట్ రేటు ప్రకారం రైతుకు ధరచెల్లించాలి. అనేకసార్లు కలెక్టర్‌కు వినతిపత్రం అందించాం. ఆర్డీవోతో చర్చించాం. రోడ్డు కొలిక్కి వచ్చే అవకాశం ఉంది.

అధికారులు దృష్టి పెట్టారు

డిఈ వెంకటేష్, గజ్వేల్ ఆర్ అండ్ బి

మున్సిపల్ చుట్టూ రింగ్ రోడ్డు చివరి దశకు వచ్చిందని కిలోమీటర్‌న్నర రోడ్డుకు సంబంధించిన భూమి సంగాపూర్ రామచంద్రం రైతు వద్దనే ఉన్నది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయాం. రెవెన్యూ అధికారులు చర్చిస్తున్నారు. రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చూస్తుంది.

కార్మిక వర్గ ఐక్యత కోసం బీటీ రణధీవే ఎనలేని కృషి

- పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

నవతెలంగాణ-పటాన్‌చెరు



కార్మిక వర్గా ఐక్యత కోసం బీటీ రణధీవే ఎనలేని కృషి చేశారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ పేర్కొన్నారు. బీటీ రణధీవే 35 వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మల్లికార్జున్ బీటీ రణధీవే చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడు తూ భారతదేశంలో కార్మికవర్గ ఐక్యత కోసం బీటీ రణధీవే ఎంతో కృషి చేశారన్నారు. బీటీ రణధీవే బొంబాయిలో జన్మించారని గుర్తు చేశారు. బొంబాయిలో టెక్స్టైల్ మిల్లుల్లో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. స్వాతంత్రానికి ముందు భారతదేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. 1970లో ఏర్పడ్డ సీఐటీయూకు వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారని గుర్తు చేశారు. 1980లో భారతదేశంలో ఉన్న కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి కార్మిక వర్గ సమస్యలపై చర్చించారన్నారు. ఆనాడు పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కాలరాస్తుందన్నారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 14 వరకు మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు జరపాలని పిలుపునిచ్చారు. సాధించుకున్న కార్మికుల హక్కులను మతతత్వ బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాసేలా చేస్తుందన్నారు. 29 చట్టాలుగా ఉన్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించిందని, వాటిని మన భారత దేశంలో అమలు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగంగానే పార్లమెంటులో 400 సీట్లను సాధించేందుకు బిజెపి ప్రయత్నం చేస్తూ, భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తున్నదన్నారు. వీటన్నిటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత సిఐటియుపై ఉందన్నారు. అందుకోసం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బీజేపీ ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, ఈ కుట్రలను తిప్పి కొట్టాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి రాజయ్య మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, శాంత కుమార్, సురేష్ కుమార్, యాక రామచంద్రమూర్తి, సత్యనారాయణ, హరినాథ్ లు పాల్గొన్నారు.

బీటీ రణదివే ఆశయాలను ముందుకు తీసుకెళ్లదాం

- సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి పద్మా శ్రీ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

కార్మిక వర్గ ఐక్యత కోసం నిరంతరం కృషిచేసి.. కార్మిక హక్కుల కోసం పోరాడిన బీటీ రణధీవే ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పద్మా శ్రీ అన్నారు. ఆదివారం సీఐటీయు జిల్లా కార్యలయంలో బీటీ రణదివే 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కామ్రేడ్ బాలచంద్ర త్రయాంబిక రణదీవే 1970లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేసి దేశంలో కార్మిక వర్గ పోరాటాలను విస్తరించారన్నారు. నిరంతర అధ్యయన శిలీగా ఉంటూ కేంద్ర పాలకులు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యతపరిచి నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడారని తెలిపారు. జౌళి, అఖిల భారత కార్మికుల రైల్వే సమ్మె వంటి అనేక సందర్భాల్లో పాలకులు కార్మికవర్గ పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా.. కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉంచి సమ్మెలను జయప్రదం చేసి కార్మిక వర్గ హక్కులను కాపాడారని కొనియాడారు. జౌళి కార్మికుల సమ్మె సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మద్దతు తెలిపి ప్రత్యక్షంగా పాల్గొని బీటీ రణదివే పోరాటానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిరంతరం సమాజాన్ని కార్మిక వర్గాన్ని అధ్యయనం చేస్తూ కార్మిక వర్గానికి రాజకీయ విషయాలు బోధించేవారన్నారు. బీటీ రణదివే





1979లో శ్రామిక మహిళ మొట్టమొదటి సమావేశం చెన్నైలో జరిపి మహిళా హక్కుల కోసం కూడా నినదించారన్నారు. కామ్రేడ్ బీటీ రణదివే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి కార్మిక వర్గానికి వ్యతిరేకమైన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా శ్రామిక మహిళా కార్మికులకు అండగా పోరాడా లని పిలుపూనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాముని గోపాల్ స్వామి, జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య, జిల్లా కోశాధికారి జి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, కాటమధు, జిల్లా సహాయకు కార్యదర్శులు సింగిరెడ్డి చంద్రారెడ్డి, చొప్పరి రవికుమార్, తునికి మహేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.లక్ష్మి, మహ్మద్ షఫీ, ఆరుట్ల రవి, కొంపల్లి భాస్కర్, మద్దెల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

భారత కార్మికవర్గ ఐక్యపోరాటాల రథసారథి బీటీ రణదివే

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి

భారత కార్మికవర్గ ఐక్యపోరాటాల రథసారథి కామ్రేడ్ బి.టి.రణదివె అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు అన్నారు. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య భవన్‌లో బి.టి. రణదివె 35 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రణదివే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ భారత కార్మికోద్యమ నిర్మాణానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. కార్మికుల ప్రయోజనాలే తప్ప వ్యక్తిగత జీవితం పట్ల ఆశక్తిలేని నిస్వార్ధ కార్మికనేత రణదివే అని కొనియాడారు. తన తండ్రి అంత్యక్రియలకు కూడా వెళ్లకుండా కార్మిక పోరా టంలో ఉన్నతీరు



కార్మికవర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యత కు నిదర్శనమన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కులను నిస్సిగ్గుగా పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చివేస్తున్న నేటి పాలకుల విధానాలపై పోరాడడమే కా. బి.టి. రణదివెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగా రెడ్డి, నాయకులు సురేష్, కొండల్ రెడ్డి, ప్రవీణ్, మోహన్ రెడ్డి, వేణుగోపాల్, దశరథ్, శ్రీనివాస్, విట్టల్, శివకుమార్, కార్మికులు పాల్గొన్నారు

గోదావరి నీళ్ళతో పంటల సాగు

- ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక


కాలంతో పని లేకుండా గోదావరి నది నీళ్లతో దుబ్బాక ప్రాంతంలోని పంటలను సాగు చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. మల్లన్నసాగర్ ఉపకాల్వ 4 ఎల్ డిస్ట్రిబ్యూటరీ ద్వారా ఎమ్మెల్యే స్వగ్రామమైన దుబ్బాక మండలం పోతారంలోని పెద్ద చెరువులోకి గోదావరి నీళ్లు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. వచ్చే ఏడాది కల్లా దుబ్బాక ప్రాంతంలోని అన్ని కాల్వల పనులను పూర్తి చేసి పంటలకు నీటిని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందు శ్రీరామనవమి వేడు కల్లో భాగంగా నిర్వహించిన సీతారా ముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు.



సేవాలాల్ విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం..

దుబ్బాక మండలం వెంకటగిరితాండాలో ఈనెల 14న బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ జగదాంబ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ట మహొత్స వానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పాత్లోతు పెంటమ్మ బాలకిషన్ ఆదివారం ఆహ్వాన పత్రికను అందించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ కొత్త పుష్పలత, పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

కోమటిబండలో వ్యక్తి హత్య



- కుటుంబ సభ్యుల మధ్య ఘర్షణతో ఘటన

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

కుటుంబ కలహాలతో గొడవ జరుగుతుండగా వ్యక్తి తలపై ఇనుపరాడ్డుతో కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన గజ్వేల్ మండలం కోమటిబండలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పరిధిలోని కర్నాయగూడెంకు చెందిన ఆంజనేయులు(30) బతుకుదెరువు కోసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌కి వలస వచ్చాడు. కోమటిబండ గ్రామానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకొని ప్రజ్ఞాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే అత్తగారు ఇచ్చే డబ్బుల విషయంలో పరస్పరం గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో ఆదివారం కోమటిబండ గ్రామానికి అతడు వచ్చి డబ్బుల ఇవ్వాలని గొడవకు దిగాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఫర్నిచర్ మొత్తం ధ్వంసం చేశాడు. స్థానికుల సమాచారంతో తోడల్లుడు శివ అతనికి సర్ది చెప్పేందుకు ప్రయత్నించాడు. ఎంతకు వినకపోవడంతో పక్కనే ఉన్న ఇనుపరాడు తీసుకొని తలపై కొట్టాడు. అంతటితో ఆగకుండా బండరాయి తీసుకుని తలపై వేశాడు. దాంతో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదిలా ఉండగా మృతుడు గతంలో పలుమార్లు జైలు జీవితం అనుభవించాడని పలువురు చెబుతున్నారు. స్థానికుల సమాచారంతో సీఐ సైదా ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదా తెలిపారు.

అంబులెన్స్, బైక్ ఢీ.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-రాయపోల్

ఎదురెదురుగా వస్తున్న అంబులెన్స్ 108 వాహనం, బైక్ ఢీకొన్న ఘటనలో.. బైక్ నడుపుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఈఘటన రాయపోల్ మండల కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాంసాగర్ గ్రామానికి చెందిన శంభు రమేష్(38) ఎపి29ఎపి3917 అనె నెంబర్ గల బైక్‌పై రాంసాగర్ నుంచి రాయపోల్ వైపునకు వస్తున్నాడు. అదే సమయంలో దౌల్తాబాద్ నుంచి గజ్వేల్ వైపునకు 108 అంబులెన్స్ వెళుండగా.. రాయపోల్ మండల కేంద్రంలోని నాగులమ్మ గుడి వద్ద ఆ వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ఘటనలో శంభు రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా అతడిని చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స పొందిన అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రి హైదరాబాద్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రఘుపతి తెలిపారు.



నవతెలంగాణ
సంగారెడ్డి
2
సోమవారం | 07 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

శ్రీ రామనవమి సందర్భంగా పట్టువస్త్రాల సమర్పణ

- ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ దంపతులు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని పురాతన శ్రీ రామమందిరంలో శ్రీ రామనవమి సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సతీమణితో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 ర్యాంకర్ మనోహర్ రావును సన్మానించిన ఎంపీ



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

ఇటీవల నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం ఉజిలంపాడ్ గ్రామానికి చెందిన పండరినాథ్ రావు కుమారుడు మనోహర్ రావు రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించారు. ఈ మేరకు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ కలిసి మనోహర్ రావును సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మన నియోజకవర్గానికి చెందిన యువకులు చదువులో ముందుండి ఇటువంటి విజయాలు సాధించడం గర్వకారణమన్నారు. యువత చదువు ద్వారా ఉద్యోగాలు సాధించిన వారు ప్రజలకు, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ పటేల్, బియస్ వీర్ శెట్టి,సాయి చరణ్, బక్షిరాం తదితరులు పాల్గొన్నారు.

బీటీ రణదివే ఆశయాలను ముందుకు తీసుకెళదాం

- సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ-సదాశివపేట

కార్మిక వర్గ ఐక్యత కోసం నిరంతరం కృషిచేసి కార్మిక హక్కుల కోసం పోరాడిన బీటీ రణదివే ఆశయాలను ముందుకు తీసుకెళదామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం బీటీ రణదివే 35 వ వర్ధంతి సందర్భంగా సదాశివపేటలోని బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద రణదివే చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీరం మల్లేశం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ బాలచంద్ర త్రయాంబిక రణదీవే 1970లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షునిగా పనిచేసి దేశంలో కార్మిక వర్గ పోరాటాలను విస్తరించారన్నారు. నిరంతర అధ్యయన శీలీగా ఉంటూ కేంద్ర పాలకులు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యతపరిచి నిరంతరం కార్మిక హక్కుల కోసం పోరాడారని తెలిపారు. జౌళి, అఖిల భారత కార్మికుల రైల్వే సమ్మె వంటి అనేక సందర్భాలలో పాలకులు కార్మిక వర్గ పోరాటాలను విచ్ఛిన్నం చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా కార్మిక వర్గాన్ని ఐక్యంగా ఉంచి సమ్మెలను జయప్రదం చేసి కార్మిక వర్గ హక్కులను కాపాడారని కొనియాడారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా నిరంతరం సమాజాన్ని కార్మిక వర్గాన్ని అధ్యయనం చేస్తూ కార్మిక వర్గానికి రాజకీయ విషయాలు బోధించేవారన్నారు బీటీ రణదివే 1979లో శ్రామిక మహిళ మొట్టమొదటి సమావేశం చెన్నైలో జరిపి మహిళా హక్కుల కోసం కూడా నినదించారని అన్నారు కామ్రేడ్ బీటీ రణదివే గారి స్ఫూర్తి తో కార్మిక వర్గం ఐక్యంగా ఉండి కార్మిక వర్గానికి వ్యతిరేకమైన కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా శ్రామిక మహిళా కార్మికులకు అండగా పోరాడాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి శ్రీనివాస్, ,రాజు వీరేశం, జనార్ధన్, మొగులయ్య, లక్ష్మీనారాయణ, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



అందోల్‌లో శ్రీరామనవమి వేడుకలు

- హాజరైన రాష్ట్ర చైర్మన్ బిక్షపతి, మాజీ ఎంపీ బీబీ పాటిల్




నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలంతో పాటు జోగిపేట మున్సిపల్ పరిధిలో ఆదివారం శ్రీరామనవమి, సీతారాముల కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక వీర హనుమాన్ దేవాలయం వద్ద జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి తదితరులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్‌లు ఎం. మల్లికార్జున్, గంగా జోగినాథ్, డిబి నాగభూషణం, మాజీ ఎంపీపీ రామా గౌడ్, మాజీ కౌన్సిలర్ పులుగు గోపాలరావు, గాజుల నవీన్, ఆయా పార్టీల నాయకులు, ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

కేంద్రం ఎన్ని కుట్రలు చేసిన వక్ఫ్‌బోర్డుదే విజయం

- హజ్ యాత్రికుల శిక్షణలో పాల్గొన్న వక్ఫ్‌బోర్డు చైర్మెన్ అఫ్జల్ బీయభాని



నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్రం ఎన్ని కుట్రలు చేసిన న్యాయస్థానంలో గెలుపు తమ వైపే ఉంటుందని తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అఫ్జల్ బియాభాని అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని భగ్దాది మసీద్ నందు ఏర్పాటుచేసిన హజ్‌కు వెళ్లే యాత్రికులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేడు ముస్లిం మైనారిటీలను బెదిరింపులకు గురిచేసి వారి ఆస్తులను కాజేసేందుకు ఎన్నో కుట్రలు జరుగుతున్నాయన్నారు. వక్ఫ్‌బోర్డు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం పొందక ముందే దేశంలోని నలుమూలల్లో ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలపై దాడులు ప్రారంభమయ్యాయన్నారు. ముస్లింల తర్వాత రెండవ అధ్యాయం క్రిష్టియన్‌లపై ఉందని, అది కూడా ప్రారంభానికి నోచుకుందన్నారు. బిజెపి అనుబంధ పత్రికల్లో దీనికి సంబంధించిన వ్యాసాలు రాసి ప్రచురించడం దాన్ని దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎండ కట్టడంతో చివరికి విరమించుకోవడం జరిగిందన్నారు. హజ్‌కు వెళ్లే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలను కల్పించడం జరుగుతుంది. ఎవరు ఎక్కడ ఏ విధమైన భయభ్రాంతులకు గురి కాకుండా పవిత్ర మక్కాకు వెళ్లి అక్కడ దేశం ఉన్నతి, శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరు ప్రార్థన చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హజ్ యాత్రకు వెళ్లే వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు అజీజోద్దీన్ ఖాద్రి అధ్యక్షత వహించగా డాక్టర్ సోహెబ్, డాక్టర్ ముర్తుజ, డాక్టర్ సైఫ్ పాషా ఖాద్రీ, సయ్యద్ రిజ్వాన్ ఖాద్రీ, ముఫిటీ సుబుర్ అహద్ , మహమ్మద్ ఆఫీస్ ముబీన్ , సయ్యద్ ఫరాన్ ఖాద్రీ, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు పాల్గొన్నారు.

చౌరస్తాల్లో 16 సీసీ కెమెరాల ఏర్పాటు



నవతెలంగాణ-మెదక్ డెస్క్

గ్రామాల ప్రజలు దాతల సహకారంతో నేను సైతం ప్రోగ్రాంలో భాగంగా ముఖ్య కూడలి లో 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ పేర్కొన్నారు. న్యాల్‌కల్ మండల పరిధిలోని గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రజలు, దాతలు, వ్యాపారస్తులు ముందుకు రావాలన్నారు . ఎస్సై చల్ల రాజశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని హద్నూర్, న్యాల్ కల్, ముంగి, రేజింతల్, గంగ్వార్ , గ్రామ ప్రధాన కూడలిలో 16 సీసీ కెమెరాలు బిగించారు . ఎస్సై మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఎంతో దోహదం పడతాయన్నారు. సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు . పోలీసులకు నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా ఉపయోగపడతా యన్నారు. సీసీ కెమెరాల ద్వారా కేసులను అతి త్వరలో చేదించవచ్చని చెప్పారు. మరిన్ని గ్రామాల్లో చౌరస్తా వద్ద ప్రజల సహకారంతో మరిన్ని సిసి కెమెరాల ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై తెలియజేశారు .

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు పట్టణ ఇన్స్‌పెక్టర్ ఎస్.రమేశ్ అన్నారు. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ప్రభుత్వ దవాఖాన ముందు "జనరిక్ మెడికల్ స్టోర్" వద్ద స్పృహ లేకుండా పడి ఉన్నాడు. అతన్ని ఆసుపత్రిలోకి తరలించగా డాక్టర్‌లు చూసి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరచారు. ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీస్ స్టేషన్ 08455-276333, 8712656718లకు సమాచారం అందించాలని ఇన్స్‌పెక్టర్ రమేశ్ కోరారు.

టీజీఆర్ జేసీ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపల్ సురేఖ

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ పరిధిలోని జహీరాబాద్, హెూతి-కె గురుకుల విద్యాలయ బాలికల జూనియర్ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని టీ జీ ఆర్ జే సీ జహీరాబాద్ (హెూతి - కె) ప్రిన్సిపాల్, సురేఖ విజ్ఞప్తి చేశారు. 2025 మార్చి 10వ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనేందుకు ఏప్రిల్ 23 వరకు తుది గడువు ఉందని తెలిపారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్లో, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. రామచంద్రపురంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస్ నగర్ కాలనీలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో కార్పొరేటర్ పుష్పనగేష్ దంపతులు కళ్యాణం జరిపించారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలోని శివ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన కళ్యాణ మహెూత్సవంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి దంపతులు కళ్యాణ మహెూత్సవాన్ని జరిపించారు. అంతకుముందు సీతారాముల విగ్రహాలను కాలనీలో ఊరేగించారు. బండ్లగూడలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వెళ్లి కళ్యాణ మహెూత్సవాన్ని జరిపించారు. కాలనీలలో గ్రామాలలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

సిబిఎల్ పరిశ్రమలో బీటీ రణదీవే వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-చౌటకూర్

సిబిఎల్ పరిశ్రమలో కార్మికోద్యమ నిర్మాత సీఐటీయు వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బి.టి రణదీవే 35వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి.బాగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కామ్రేడ్ బిటి రణదీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మికులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం బాగారెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గ ఐక్యత కోసం బీటీ రణధీవే కృషి చేశారన్నారు. స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని తెలిపారు. 1970లో ఏర్పడ్డ సీఐటీయూకు వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేశారన్నారు. 1980లో భారతదేశంలో ఉన్న కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 14 వరకు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న రావు, నాగభూషణం, సురేష్, మల్లారెడ్డి, విట్టల్, కార్మికులు పాల్గొన్నారు.

జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని రామ్ నగర్‌లోని రామ్ మందిర్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు జరిగాయి. జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు మహేశ్వర శర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాముల వారి అలంకరణ కోసం బంగారు ఆభరణాలకు జగ్గారెడ్డి నివాసంలో పూజలు చేసిన అనంతరం కుటుంబ సభ్యులతో వాటిని తీసుకొచ్చి అలంకరించారు. ఉదయం నుంచే ఈ వేడుకల్లో పాల్గొనేందుకు సంగారెడ్డి పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి దర్శించుకున్నారు. ఆలయంలోని సీతారామ స్వాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్‌తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, ఉదయ్, కిరణ్ గౌడ్, గంగేరి శ్రీహరి, సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నవతెలంగాణ-మెదక్ డెస్క్

సదాశివపేట పట్టణ, మండలానికి చెందిన 74 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు 17 రూ.17.11 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లబ్ధిదారులకు ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ, అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందన్నారు. చెక్కు తీసుకున్న లబ్ధిదారులకు బ్యాంకులో వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, మాజి మున్సిపల్ కౌన్సిలర్ లు ఇంద్ర మోహన్ గౌడ్, చౌదరి ప్రకాష్,ఆకుల శివ,శ్రీనివాస్,మాజి ఎంపీటీసీ మాధవ రెడ్డి, సునీత సుధాకర్, మాజి సర్పంచులు శ్రీ హరి,నాగేష్, నాయకులు సలావుద్దీన్, చంద్రశేఖర్, రవి, నరేష్ గౌడ్, నాసిర్, సాతాని శ్రీశైలం, జున్ను,సమీ, వాదోని రాజు, నాగుల విజయ్, బరాడి శివ, మాణిక్, కృష్ణ, హనుమంత్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలనీ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాలలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని బ్యాంక్ కాలనీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మాజీ కౌన్సిలర్ రామప్ప ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముని కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయి కాలనీలో మాజీ కౌన్సిలర్ లాడే మల్లేశం ఆధ్వర్యంలో సాయి బాబా ఆలయంలో శ్రీరాముని కళ్యాణం వైభవంగా జరిగింది. ప్రశాంత్ నగర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ జీవి శ్రీనివాస్ విణ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. భక్తి కీర్తనలతో ఆలయాలు సందడిగా మారింది. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, చేర్యాల ప్రభాకర్, మల్లేశం, రింగుల వెంకన్న, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

శ్రీ రాముడు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- శ్రీ సీతరాముల కళ్యాణ మహెూత్సవాలలో పాల్గొన్న నీలం మధు



నవతెలంగాణ-పటాన్ చెరు

శ్రీ సీత రాముల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామం పిఎస్ఆర్ టౌన్షిప్ కాలనీ, చిట్కుల్ గ్రామం వేణుగోపాలస్వామి ఆలయం, వడ్డెర కాలనీ, ఇస్నాపూర్ గ్రామంలో రామాలయం వద్ద మాజీ సర్పంచ్ గడ్డం శ్రీశైలం ఆధ్వర్యంలో, హనుమాన్ దేవాలయం వద్ద మాజీ ఉపసర్పంచ్ శోభకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో క్యాసారం గ్రామంలో కాసా రాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్నాపూర్ క్రాసరోడ్‌లో తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగాల యూనియన్ ఆధ్వర్యంలో పానకం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ధర్మానికి, నీతికి, విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీ రాముడన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి శ్రీ రాముడిలాగా సుపరిపాలన అందిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. సీఎం రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం దేశం అబ్బురపడేలా పాలన కొనసాగిస్తూ దశాబ్దాల సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇందుకు బీసీ కులగణన చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడమే నిదర్శనమన్నారు.ఆ జగదాబి రాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరులో ఘనంగా రాములోరి కళ్యాణం

- రామనామ స్మరణతో మార్మోగిన శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయం
- పట్టు వస్త్రాలు.. తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు
- అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

శ్రీరామ నవమిని పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో రాములోరి కళ్యాణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12.20 గంటలకు వేద మంత్రోచ్చరణల మధ్య అభిజిత్ లగ్నంలో జై శ్రీరామ్ నినాదాల హెూరులో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గలిగిన శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో ప్రతి ఏటా వేలాది మంది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. రాములోరిని చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి సీతారాముల దర్శన భాగ్యం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ సర్పంచ్ దేవేందర్ రాజు, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణం





నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్: నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని అతిపురాతన సుప్రసిద్ధ దేవాలయం రామ్ మందిర్‌లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీసమేతంగా హాజరై స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.. అతి పురాతనమైన రామాలయ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగింద న్నారు. అలాగే కంగ్టీ శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయానికి, కళ్యాణ మండపానికి బోరంచ గ్రామ సంగమేశ్వర ఆలయ నిర్మాణానికి, అనంతసాగర్ గ్రామంలో శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ నిర్మాణనికి కూడా నిధులను మంజూరు చే యించి ఆలయాల నిర్మాణాలకు కృషి చేస్తున్నామన్నారు. తరువాత కరణ్ గజేంద్రం మహారాజ్ ప్రవచనాన్ని విని వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాక ర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఆనంద్ స్వరూప్ శేట్కర్ మున్సిపల్ మాజీ చైర్మెన్, దారం శంకర్ సెట్ మాజీ మున్సిప ల్ వైస్ చైర్మన్, వివేకానంద మాజీ కౌన్సిలర్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,ఆకాష్ పాటిల్ మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, హనుమాన్లు సెట్, అశోక్ రెడ్డి పాక్స్ చైర్మెన్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం: బొల్లారం మున్సిపాలిటీ'తో పాటు జిన్నారం మండల పరిధిలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీతారాములను దర్శించుకున్నా రు. బొల్లారం'తో పాటు జిన్నారం, మంగంపేట గ్రామాలోని రామాలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీతారాములు ఆదర్శ జంటగా మానవాళికి సదాస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాశం చారి, స్థానిక నాయకులు గోవర్ధన్ గౌడ్, భోజిరెడ్డి, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, దిననాథ్, రాజారామ్, జె.జె సింగ్, శ్రీమన్నారాయణ, లక్కన్ సింగ్, ఉత్సవ కమిటీ సభ్యుల, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్: జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ శ్రీ రామ మందిరాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలను నిర్వహిం చారు. ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని భాజా భజంత్రీలతో కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని కొత్తూరు బి గ్రామంలో గల శ్రీరామ మందిరం నందు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం, మాజీ మున్సిపల్ చైర్మన్‌లో మహంకాల్ సుభాష్ గుప్తా, అల్లాడి నర్సింలు, ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి వీరేశం గుప్తా, సాయి రెడ్డి విఠల్ రెడ్డి, దిశెట్టి పాటిల్, జగన్మోహన్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, మొగుడంపల్లి మండల కేంద్రంలో గల శ్రీ రామమందిరంలో సీతారాముల వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విజయ, మోహన్ రెడ్డి, మాజీ యం.పి.పి.విజయకుమార్, మాజీ సర్పంచ్ టి.రాములు, నాయకులు డి.మాణిక్ ప్రభు గౌడ్, యస్.గోపాల్, క్రిష్ణ, చెంగల్ జైపాల్, రాంరెడ్డి, నర్సింహారెడ్డి, అనంత్ రావు జోషి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం: జిన్నారం మండల కేంద్రంలో స్థానికంగా గల కోదండ రామాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ బురెడ్డి గారి భోజిరెడ్డి నేతృత్వంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల పరిధిలోని మాదారం, మంగంపేట, ఊట్ల, దాది గూడెం లక్ష్మీపతి గూడెం వావిలాల గ్రామాలతో పాటుగా మండల పరిధిలోనికి వివిధ గ్రామాల్లో రాములోరి కళ్యాణోత్సవ సంబరాలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ప్రజలు నిర్వహించుకున్నారు. కల్యాణోత్సవ కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాలు విరివిగా చేపట్టారు. ఆయా ప్రాంతా ల్లో సీతారాముల కళ్యాణోత్సవ వేడుకల్లో మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు ప్రజా ప్రతినిధులు యువకులు రామభక్త బృందం పాల్గొన్నారు. కల్యాణోత్సవ వేడుకల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లను చేశారు. మొత్తం మీద మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రాములోరి కళ్యాణ వేడుకలు కమనీయంగా జరిగాయి.





సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిన్న శంకంపేట

చిన్న శంకరంపేట మండలంలోని ఎస్ కొండాపూర్ గ్రామ శివారులో గల ఏడుప్పల వద్ద సీతారాముల ఆలయంలో శ్రీరామనవమి, సీతారాముల కళ్యాణ ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులతో ముచ్చటించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, శంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, జీవన్, మూడ రవీందర్, కొత్త మాణిక్యం, దొంత వెంకటి, మోహన్, దొంత నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

మెదక్

సోమవారం | 07 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

సన్న బియ్యం పంపిణీ వేగవంతం చేయాలి

కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-పాపన్నపేట : రేషన్ షాపులకు సన్న బియ్యం పంపిణీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ పాపన్నపేట మండలం రామాలయం గుడి దగ్గర ఉన్న పౌరసరఫరాల శాఖ మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ (గోడౌన్) ను పరిశీలించారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న బియ్యం నాణ్యతలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సెంటర్స్, హాస్టల్స్ సరఫరా చేసే బియ్యం, రేషన్ కార్డులబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ సంబంధిత వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీకి సరిపడే బియ్యం, స్టాక్ ఉండే విధంగా సివిల్ సప్లై శాఖ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మండల లెవెల్ స్టాక్ పాయింట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి.. శవమై తేలి



నవతెలంగాణ- మెదక్ డెస్క్

చేపల వేట కోసం వెళ్ళిన వ్యక్తి శవమై తేలిన ఘటన కొల్చారం మండలం తుక్కాపూర్ మంజీరా నదిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్, మృతుడి భార్య ప్రియాంక ల కథనం ప్రకారం.. టేక్మాల్ మండలం అచ్చన్న పల్లి గ్రామానికి చెందిన గుండ్ల యాదగిరి (30) శనివారం రాత్రి చేపల వేట కోసం తుక్కాపూర్ సమీపంలో గల మంజీరా నదిలోకి వెళ్ళాడు. తెల్లవారు జాము సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మంజీరా నది వైపు వెతికెందుకు వెళ్లి చూడగా నదిలోని ఓ నీటి మడుగులో శవమై కనిపించినట్లు తెలిపారు. వెంటనే కుటుంబీకులు పరిశీలించి చూడగా మృతుడి కాళ్లకు చేపల వల చుట్టుకొని ఉందని దీంతోనే ప్రమాదం జరిగినట్లు తెలిపారు. మృతుడి భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బగలాముఖీ శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-శివ్వంపేట



మండల కేంద్రమైన శివ్వంపేటలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గూడూరు శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థపాక అధ్యక్షులు, బగలాముఖీ ట్రస్టు సభ్యులు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు ఆదివారం బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ శివకుమార్ దంపతులతో అర్చన, అభిషేకం కార్యక్రమాలను నిర్వహింపజేసి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా అమ్మవారి దర్శనభాగ్యంతో పాటు గూడూరు భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలలో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కములయ్యగారి అర్జున్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, రాజేందర్ రెడ్డి (చిన్న), తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి..కేసు నమోదు



నవతెలంగాణ-శివ్వంపేట

ఇంటి వద్ద ఉన్న మహిళను ఇడ్చుకుంటూ వెళ్లి అక్కడ ఆమెపై దాడి చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివ్వాయిగూడెం తాండకు చెందిన మాలోత్ శారద ఈ నెల 5న మధ్యాహ్నం తన ఇంటి వద్ద తన కొడుకు కు పాలు పడుతున్న క్రమంలో ఇదే తాండకు చెందిన మాలోత్ తారసింగ్ అక్కడకు వచ్చి నీవు నాకూతురు విషయం ఎందుకు మాట్లాడుతున్నావని బూతు మాటలు తిడుతూ చెయ్యి పట్టుకుని తారసింగ్ ఇంటి వద్దకు లాక్కెళ్లాడు. అక్కడ అతను చేతులతో కొడుతుండగా, తారసింగ్ భార్య శోభ, అతని తల్లి మాలోత్ లక్ష్మీలు కూడ దాడి చేశారని ఆదివారం బాధితురాలు శారద పిర్యాదు చేశారు. ఈ మేరకు ఎఎస్ఐ సాయిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


కత్తితో పొడిచి యువకుడి హత్య

నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని ధనసిరి గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ధనసిరి గ్రామానికి చెందిన అబ్బాస్ షా (25)ను అదే గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి హతమార్చినట్లు చిరాక్‌పల్లి పోలీసుల ద్వారా తెలిసింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధనసిరి గ్రామానికి చెందిన సత్తార్షా కుమారుడు అబ్బాస్ షా హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. పండగ సందర్భంగా రెండు రోజుల సెలవు ఉండడంతో గ్రామానికి వచ్చిన అబ్బాస్ షా తన మిత్రులతో కలిసి గ్రామంలోని ఒక పార్టీకి చెందిన నాయకుడు వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఫామ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన దావత్‌కు వెళ్లాడు. ఆ దావత్ నందు మిత్రుల మధ్య మాటా మాటా పెరగడంతో అబ్బాస్ షా కడుపులో కత్తితో పొడిచినట్లు తెలుస్తుంది. కత్తిపోట్లకు గురైన అబ్బాస్‌షా అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చిరాక్‌పల్లి ఎస్సై రాజేందర్ రెడ్డి తెలిపారు.

బైకు అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-జోగిపేట



బైకు అదుపుతప్పి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు. జోగిపేట పట్టణానికి చెందిన కే. సంతోష్ తన బైక్ పై జోగిపేట నుంచి లింగంపల్లి వెళుతుండగా అందోల్ బస్ స్టాప్ వద్ద అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో అతనికి తలకు, కంటికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు చేసి మెరుగైన వైద్య చికిత్సల కోసం సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తునట్లు ఎస్సై తెలిపారు.

ప్రతి నిరుపేద సంతోషంగా ఉండాలి

సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలి

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కూడా సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలనే ధ్యేయంతో సీఎం రేవంత్‌రెడ్డి సన్న బియ్య పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కాళ్ళకల్, లింగారెడ్డిపేట గ్రామాలలో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేసి సుఖంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్టు తెలిపారు. ప్రతి పక్షాలు ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నాయని వారికి ప్రజా సంక్షేమం చేయడం ఇష్టంలేదన్నారు. వారు పదేళ్లలో చేయని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి కేవలం సంవత్సర కాలంలోనే చేసి చూపించాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సఖంగా ఉండాలనేదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, మాజీ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, మండల పార్టీ యువత అధ్యక్షులు ఎస్. నవీన్, జీడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చందు, మాజీ ఎంపీటీసీ ర్యాకల కృష్ణాగౌడ్, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, నాయకులు అచ్చగోని ప్రభాకర్‌గౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-టేక్మాల్

ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం టేక్మాల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన కావించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ మందులు నిల్వ చేయు స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించి ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్య అందించాలని, వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. సమయపాలనతో విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నలతో , జవాబులతో సామర్థ్యాలను



పరీక్షించారు. సానుకూల సమాధానం విద్యార్థుల నుంచి రాబట్టి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన మెనూ అందించి క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. స్టోర్ రూములను పరిశీలిస్తూ కూరగాయలు పప్పు దినుసులు నాణ్యతతో కూడినవి ఉండాలని, భోజనం తయారు చేసిన వెంటనే రుచి చూడాలన్నారు. తదుపరి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించాలన్నారు. జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉంటున్నాయని కలెక్టర్ వివరించారు. తదుపరి మండల కేంద్రంలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా మండల కేంద్రంలో ఎన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుందని, 24 గంటలు విద్యుత్ అందించడానికి తీసుకున్న చర్యలు, ఓవర్ లోడింగ్ , సంబంధించిన విషయాలను విద్యుత్ శాఖ అధికారులు అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కోతలు లేని విద్యుత్ అందించడం లక్ష్యంగా అధికారులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర

నవతెలంగాణ-మునిపల్లి

శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని చిన్నచెల్మెడ గ్రామంలోని శ్రీ సీతారాముల ఆలయంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆ సీతారాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.



సంగన్న కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

చిన్నచెల్మెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ గడ్డమీది సంగన్న ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు సంగన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి వెంట రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బుర్కల పాండు, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్కల పాండు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్ నాయకులు రుద్ర క్రిష్ణ, వీరన్న తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పోరుబాట గద్దర్

గద్దర్ స్మృతి వనానికి శంకుస్థాపన

హాజరైన రాష్ట్ర సాంస్కృతిక సారధి గద్దర్ కుమార్తె వెన్నెల

నవతెలంగాణ-రామచంద్రాపురం:



ప్రజా సమస్యల పోరుబాట గద్దర్ అని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి గద్దర్ కుమార్తె వెన్నెల పేర్కొన్నారు. తెల్లాపూర్‌లో మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన గద్దర్ స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మనువాద సిద్ధాంతంతో కొన్ని శక్తులు కుహన రాజకీయాలకు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడం దారుణమన్నారు. అణగారిన వర్గాలలో చైతన్యం రగిలించి అస్తమించిన సూర్యుడే గద్దర్ అని ఆమె కొనియాడారు. గద్దర్‌పై కాల్పులు జరిపిన రోజును పురస్కరించుకుని గద్దర్ విగ్రహానికి ఆమె కుమార్తె వెన్నెలతో పాటు తెలంగాణ ఉద్యమ నేత గాదె ఇన్నయ్య, పాశం యాదగిరి, గజ్జల సోమయ్య, సత్తయ్య , గద్దర్ అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా సమస్యల కోసం పోరుబాట పట్టిన గద్దర్ అణగారిన వర్గాల మనసుల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వెన్నెల అన్నారు. బడుగు బలహీన వర్గాల భూమి కోసం భుక్తి కోసం అండగా నిలబడి ఎన్నో పోరాటాలలో గాయపడ్డ గుండె గద్దర్ అని ఆమె అభివర్ణించారు. మనువాద సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. తెల్లాపూర్‌లో కోటి 25 లక్షల వ్యయంతో గద్దర్ స్మృతి వనాన్ని నిర్మించుకోవడం సంతోషదాయకమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ రద్దు చేసే విధంగా చూడాలి

అధికారులకు కనువిప్పు కలిగించాలని

సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గుమ్మడిదల



నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే విధంగా సీతారామచంద్రస్వామి అధికారులకు, ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని స్వామివారి దేవాలయంలో కల్యాణోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు పచ్చని పల్లె వాతావరణం కలుషితం చేయబోతున్న డంప్ యార్డును వెంటనే రద్దు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. అన్నం పెట్టే రైతన్నకు ఆపద వస్తే ఆదుకునే విధంగా అధికారులు ప్రభుత్వం ఉండాలని కోరుకుంటూ డంపింగ్ యార్డును రద్దు చేయాలంటూ శ్రీరామనవమి సందర్భంగా కూడా ఆదివారం నాటికి 62వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించారు అన్నమో రామచంద్ర అంటున్న రైతులు పిల్లల భవిష్యత్తు కోసం ప్రాంతం కలుషితం కాకుండా కాపాడుకోవాలని పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని వేడుకున్నారు.

గీత కార్మికులను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

గీత కార్మిక కుటుంబాలకు రక్షణ కల్పించాలి

కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి





నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం ఏర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గీతా కార్మిక కుటుంబాలను అవమానపరిచిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కేవీపీఎస్ రాష్ట ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి. అశోక్‌లు మాట్లాడుతూ తాళ్ల రాంపూర్ గ్రామంలో కల్లుగీత కార్మిక కుటుంబాలు కల్లు గీస్తున్నందున ప్రతి ఏడాది గ్రామ విడిసిలకు కొద్ది మొత్తంలో డబ్బులు చెల్లించాలని వీడీసీలు చెప్పినప్పుడు చెల్లించారని, కానీ ఈ సంవత్సరం విడీసీలకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వాలని వీడిసిలు హుకుం జారీ చేస్తున్నా యని, అంత ఇచ్చుకోలేమని గీతా కార్మికులు మొరపెట్టుకున్నా విడీసీలు గీత కార్మికులపై ఆంక్షలు విధిస్తున్నారన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో పూజలో గ్రామస్తులు అందరూ పాల్గొనాల్సిందిగా మైకు ద్వారా చెబితే గీతా కార్మిక మహిళలు అక్కడికి వెళితే ఈ ఉత్సవాలలో మీరు పాల్గొనకూడదని హుకుం జారీ చేశారని దీంతో మహిళలు మనస్థాపానికి అవమానానికి గురయ్యారన్నారు. గీత కార్మిక మహిళలను అవమానపరిచిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. గీత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.

రమనీయంగా..రాములోరి కల్యాణ వేడుకలు













నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల లాలుతాండాలో వెలసిన శ్రీ రామ నారాయణ క్షేత్రంలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త దంపతులు సంగీత, రామ్ చందర్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ పూజారి హరి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వేద పండితుల వేదమంత్రోచరణల మధ్యన శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ ఘట్టాన్ని జరిపించారు. ఆలయ ధర్మకర్త దంపతులు సంగీత రామ్ చందర్ కళ్యాణంలో పాల్గొని మంగళసూత్రధారణ, తలంబ్రాలు వంటి ఘట్టాలను జరిపించారు. ఈ ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని నర్సాపూర్ పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల స్వామిని దర్శించుకొని కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. శ్రీ రామ నారాయణ క్షేత్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా జరిగింది. అదేవిధంగా నర్సాపూర్ పట్టణ సమీపంలో సీతారాంపూర్‌లో వేద పండితులు హరిప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం కళా నిలయ డాన్స్ అకాడమీ నిర్వాహకురాలు కవిత ఆధ్వర్యంలో చిన్నారుల చేత నృత్య నాట్యం నిర్వహించగా చిన్నారుల నృత్య ప్రదర్శనకు ప్రజలు భక్తులు ఆకర్షితులయ్యారు. అనంతరం శ్రీ రామనారాయణ క్షేత్రం ఆలయ ధర్మకర్త సంగీత రామ్ చందర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శంకర్ నాయక్, కృష్ణ, సంతోష్ కుమార్ నాయక్, కళ్యాణ మహోత్సవానికి హాజరైన బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, పాప గారి రమేష్ గౌడ్, బుచ్చేస్ యాదవ్, రాజేందర్, రమణారావు, శ్రీనివాస్ గౌడ్, యాద గౌడ్, ఓంకార్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గుప్తా, అశోక్ గౌడ్, దాడిగా నరేష్, లలితా నర్సింగ్ భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలో ఆదివారం శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్దల తో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గ్రామగ్రామాన ప్రజలు భక్తి ప్రపత్తులతో రాములోరి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపారు. మండలోని కూచారం గ్రామంలో గల సీతా రామస్వామి దేవాలయంలో వేద పండితులు కళ్యాణాన్ని కనులపండుగగా నిర్వహించారు. నేత్రపర్వంగా జరిగిన కళ్యాణంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ వైభవానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూంకుటం నర్సారెడ్డి, మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి తదితరులు హజరై కల్యాణంలో పాల్గొన్నారు. భక్తి ప్రపత్తులతో ప్రజలు ఆనందంగా పాల్గొని అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో అన్న ఓఎటరపసాదాన్ని స్వీకరించారు. లింగారెడ్డి పేటలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి రాములోరి పల్లకిని ఎత్తుకుని దేవాలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, ర్యాకల కృష్ణాగౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

మండల పరిధిలోని జక్కన్నపేట గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం శ్రీరామనవమి , సీతారాముల కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని శ్రీరామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం హవెళి ఘనపూర్ మండలం కొచ్చేరువు తండా, గాజులవాయి తండాలో శ్రీ పబ్బత్ హనుమాన్ దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ఆంజనేయ స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరెళ్ల. మల్లికార్జున్ గౌడ్, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఆంజనేయులు, కిషోర్, శ్రీనివాస్, జక్కన్నపేట మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు మెడిశెట్టి శంకర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీను నాయక్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్, గ్రామస్తులు తదితరులున్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు స్వామివారి భక్తుల కోలాహలం మధ్య రమనీయంగా జరిగాయి. మండలంలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి సన్నిధిలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో రాములోరి కళ్యాణ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన శివ్వంపేట శ్రీకోదండ రామాలయంలో, గూడూరు శ్రీభక్తంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల పెళ్లి వేడుకలు కమనీయంగా నిర్వహించారు. కొంతాన్ పల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లుట్ల గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా జరిగిన శ్రీరామనవమి వేడుకలలో రాములోరి కళ్యాణ క్రతువును వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కమనీయంగా జరిపించారు. స్వామివారి కళ్యాణ వేడుకలలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

నవతెలంగాణ -వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో పలు దేవాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు పురోహితులు భక్తజనం వారి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. ప్రతి ఏటా శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వైభవంగా నిర్వహిస్తున్నారు. మాసాయిపేట మండల కేంద్రంలో విఠలేశ్వరాలయం, బొమ్మరం గ్రామ శివారులో సీతారామ ఆలయంలో హస్తాల్ పూర్ గ్రామ శివారులో నరసింహ స్వామి గుట్టలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. వెల్దుర్తి మండల కేంద్రంలో విఠలేశ్వరాలయం ఉప్పులింగాపూర్ గ్రామంలో సీతారామ ఆలయంలో వేద పండితుల మధ్య వైభవపేతంగా సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులు తండోపతండాలుగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తమ తమ మొక్కులను తీర్చుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హస్తాల్పూర్ బొమ్మరం గ్రామాల్లోని సీతారామ కళ్యాణం లపాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. భక్తులు ఒడిబియాలు సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పలు ఆలయాల నిర్వాహకులు అన్ని వసతులతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల పరిధిలోని రాందాస్ గూడ గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవం ఆదివారం నాడు అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం బిక్షపతి జ్ఞానేశ్వర్ బ్రదర్స్ జరిపించారు. అనంతరం బిక్షపతి జ్ఞానేశ్వర్ బ్రదర్స్ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుముల శేష సాయి రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్ర గొల్ల మురళి యాదవ్, మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో శ్రీ రామ చలం గుట్టపై శ్రీశ్రీశ్రీ ఆత్మనంద ఆశ్రమ పీఠాధిపతులు రాజయోగి వెంకటస్వామి ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితులచే గణపతి పూజ , గోపూజ గురుపూజ అగ్ని ప్రతిష్ట శ్రీరామ మూల మంత్రము, నిర్వహించారు. ఉదయం గ్రామ పూర వీధుల గుండా రామ చలం గుట్ట పైకి బోనాలు, గండజ్యోతిలు భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం సీతారాముల విగ్రహాలను కళ్యాణ వేదికపై స్వాగతించి వేద బ్రాహ్మణ పండితులచే అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు స్వామివారి దీవెనలు తీసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కల్యాణోత్సవంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు పాటలు భక్తులను కనువిందు చేశాయి. సాయంత్రం సీతారాముల పల్లకి సేవ భజన సంకీర్తనలతో గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్ధిపేట
సోమవారం | 07 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన డాక్టర్ సూర్యవర్మ



నవతెలంగాణ-సిద్ధిపేట

సిద్ధిపేట జిల్లా ఆర్టీఏ (రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ) మెంబెర్‌గా నూతనంగా నియమితులైన డాక్టర్ సూర్య వర్మ ఆదివారం పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. నలభై ఏండ్ల నుంచి కష్టపడుతున్న వర్మ కుటుంబానికి తగిన గుర్తింపు దొరికిందన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీలో కచ్చితంగా గుర్తింపు ఉంటుందనీ, దానికి సూర్య వర్మనే నిదర్శమన్నారు. కాగా రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూర్యవర్మకి సూచించారు. యువతకి ప్రతినెల తప్పకుండా రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, పోలీసు వ్యవస్థకి ప్రజలకి వారధిలా ఉండాలని సూచించారు. సూర్య వర్మ మాట్లాడుతూ.. ఈ పదవి రావడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని రామాలయంలో ఆదివారం జరిగిన సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. దేశ వ్యాప్తం గా సీతారాముల వారి కళ్యాణ మహెూత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నదన్నారు. ఆ సీతారామచంద్ర ఆశీస్సులతో ఈ దేశం, రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని వివిధ ఆలయాల్లో జరిగిన కళ్యాణోత్సవంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ చిక్కుల్లో ఇరుక్కోవద్దు



- వ్యసనంగా మారి కుటుంబం రోడ్డున పడే పరిస్థితి
- క్రికెట్ ప్రేమికులకు ఐపీఎల్ ఓ పండగ
- లాభం చూపి.. ఊబిలోకి లాగుతున్న జూదం
- బెట్టింగ్ మాఫియాను అరికట్టాలని కోరుతున్న తల్లిదండ్రులు

నవతెలంగాణ-కోహెడ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సందడి ప్రారంభమైన నాటి నుండి క్రికెట్ ప్రేమికులకు పండగే. అయితే క్రికెట్ పండుగ కాస్త బెట్టింగ్‌గా మారి ఆశావాహుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. అవసరాలు తీరాలంటే డబ్బు కావాలి.. కానీ ఆ డబ్బు సంపాదించే ఒదుకు ఎంచుకునే మార్గాలు చాల ముఖ్యం. కూర్చున్న చోట డబ్బు కావాలనే ఆశతో జీవితం గాడి తప్పి ఇటీవల వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి.

ఈజీ మని ఆశ చూపి..

యువతతో పాటు పలువురు ఈ బెట్టింగ్‌లలో పాల్గొంటూ ఈజీ మని అనే వ్యవహారంగా మొదలై వ్యసనంగా మారిపోతున్నారు. జిల్లా, మండల స్థాయిలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో సైతం బెట్టింగ్ వెనకడుగు వేయడం లేదు. అలాగే బెట్టింగ్‌కు పాల్పడే వారిలో సుమారు 60 శాతం మంది 18-35 యేండ్ల వయసు గల వారే. నియంత్రణ లేని ప్లాట్‌ఫామ్‌ల అనేక యాప్స్ చట్టపరమైన అనుమతులు లేకుండా నడుస్తున్న ఒదున డబ్బును వెనక్కి తీసుకునే అవకాశం లేకుండా పోతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో పాల్గొన్న వారు, ప్రోత్సహించిన వారిపై తెలంగాణ గేమింగ్ చట్టం 2017 అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకునే పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితులలో పోలీసులు, నిఘా వ్యవస్థ పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. అలాగే నష్టపోయినప్పుడు చిరాకు, ఆగ్రహం, ఆందోళన వంటివాటికి లోనవుతుంటారు, తల్లిదండ్రులు తమ కుమారుడు ఎలాంటి పరిస్థితిలో ఉన్నాడో ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సిన బాధ్యత కూడ అవసరమే.

మానలేని వ్యసనం..

కొంత మొత్తంలో డబ్బులు రాగానే ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీ వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారు. కొద్ది పాటు లాభాలు చూసిన తర్వాతే ఇక ఆట మొదలవుతుంది. లాభాలు చూపించినట్లుగా చూపిస్తూనే వీలైనంత దోచుకునేలా ప్రోగ్రామింగ్ డిజైన్ చేసి ఉంటాయి. దీనిపై అవగాహన లేకపోవడంతో భానిసగా మారి ఉన్న డబ్బులను పోగొట్టుకుంటారు. ఆన్‌లైన్ లోన్ యాప్ కంపెనీలు అప్పులు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి, వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరించి, ఆత్మహత్యలకు పురిగొల్పుతున్నాయి.

బెట్టింగ్ యాప్స్‌తో లాభాలు ఉండవు..

ఆన్‌లైన్ యాప్స్ బెట్టింగ్స్‌తో ఎలాంటి లాభాలు ఉండవు. ఇప్పటికే ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్‌ను నిషేధి స్తుంది. ఇలాంటి వాటిని ప్రచారం చేసినట్లయితే వారిపైన కూడ కేసులు నమోదు చేస్తాం. మండలంలో ఇలాంటి జూదాలకు పాల్పడే ముఠాలపై నిఘా ఏర్పాటు చేశాం. వినోదం కోసమని మొదలెట్టే యువతలో ఇది వ్యసనంగా మారిపో యింది. ఆర్థిక నష్టాలు, వ్యసనం, చట్టపరమైన పరిణా మాలకు దారితీస్తాయి. ఈజీ మని, బెట్టింగ్ యాప్స్‌తో అధిక లాభాలు కలిగిస్తాయని ఆశా కల్పించి మోసం చేస్తారన్నారు.

- ఎస్సై, పుల్ల అభిలాష్



సామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని గట్ల మల్యాల గ్రామానికి చెందిన నంగునూరు మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆదివారం సోమిరెడ్డి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వారితో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదాసు శ్రీనివాస్, రాగుల సారయ్య, బీఆర్ఎస్వీ నాయకులు తప్పెట పర్శరాములు, కార్యకర్తలు ఉన్నారు.



బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-నంగునూరు

ఎండాకాలం దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చడానికి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తేలు శ్రీశైలం కుమారుడు తేలు వంశీ తేజ్ పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బాల వికాస మహిళా సంఘాల మహిళలు, గ్రామస్తులు, బాల వికాస మహిళా కోఆర్డినేటర్ లు సుజాత, లక్ష్మి, అన్నమేరి తదితరులు పాల్గొన్నారు.



బండచర్లపల్లిలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని బండ చర్లపల్లి గ్రామంలో పుల్లూరు గేట్ వద్ద పోతరాజు రమేష్ వర్మ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రయాణికుల, ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయని.. ప్రజలు ఎవరు బయటకు వెళ్లొద్దన్నారు. అత్యవసరమైతే ఉదయం, సాయంత్రం మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రమేష్, మాజీ వార్డ్ మెంబర్ పొన్నాల మల్లేశం, లక్ష్మయ్య, కిష్టయ్య, చందు, ప్రసాద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

అక్కన్నపేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన ఎం.డి జమీర్ అలియాస్ రెబల్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి మృతుడి కుటుంబాన్ని రుద్రారం మాజీ ఉపసర్పంచ్ గురుక పర్శరాములు ఆదివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం 50 కేజీల బియ్యాన్ని సాయంగా అందజేశారు. పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగిన అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి భైరవ చారి, పాసి కంటి మహేష్, సందిరి నరసింహులు, సందిరి గణేష్, బోయిన్ నర్సింలు, పార శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యం భరించలేక వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

పక్షవాతంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నప్పటికీ పూర్తిగా తగ్గకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రాయపోల్ మండలం రామారం గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామారం గ్రామానికి చెందిన కొమ్మాయిపల్లి రామస్వామి (40) ఆరు నెలల క్రితం పక్షవాతానికి గురయ్యాడు. దాంతో అతని కుడి చెయ్యి కుడికాలు పనిచేయకుండా పడిపోయాయి. గజ్వేల్, సిద్ధిపేట పట్టణాల్లోని ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్నప్పటికీ పక్షవాతం పూర్తిగా తగ్గలేదు. దాంతో రెండు మూడు రోజుల నుంచి మదనపడుతున్నాడు. ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులందరూ భోజనం చేసిన తర్వాత వ్యవసాయ పొలం వద్దకు వెళ్లివస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. వారి వ్యవసాయ పొలం వద్ద మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

ఎర్రగుంటపల్లిలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను మాజీ సర్పంచ్‌లు శెట్టి సుధాకర్, నాగు మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్యాల సతీష్ ఆదివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంత్రి పొన్నం ప్రభాకర్.. గ్రామాల్లో మెరుగైన రోడ్లు అవసరమని గుర్తించి నిధులు మంజూరి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపస ర్పంచ్ చిట్యాల కొమురవ్వ మల్లయ్య, గ్రామస్థులు గంప భాగ్యలక్ష్మి, ముత్యం, నాగు మమత, సంపత్‌రెడ్డి, శెట్టి రాజు, గొల్లెల మల్లయ్య, శెట్టి మల్లయ్య, నాగు మల్లయ్య, నాగు ఆంజనేయులు, నాగు ప్రేమ్‌చందు, నాగు సంజీవరెడ్డి, శెట్టి మధు, చిట్యాల బాబు, చిట్యాల గోపి, ముత్యం, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రుక్మాభట్ల నరసింహస్వామి ఓ 'గాన తపస్వి'

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



గేయ రామాయణాన్ని రచించి నరసింహస్వామి తన గొంతుతో ప్రజలకు గేయ రూపంలో పాడి వినిపిస్తున్నారని.. ఆయన కంఠంలో ఘంటసాల గొంతు వినపడుతుందని, ఆయన 'గాన తపస్వి' అని, మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నరసింహస్వామిని సన్మానించుకోవం మన బాధ్యత అన్నారు. క్యాంపు కార్యాలయంలో శ్రీ రామలీల గేయ రామాయణ సిద్ధిపేట వాగ్గేయకారుడు రుక్మాభట్ల నరసింహాస్వామిని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రుక్మాభట్ల నరసింహ స్వామి సిద్ధిపేట జిల్లా వాస్తవ్యుడు కావడం అదృష్టమని కొనియాడారు. తండ్రి విధుమౌళి శర్మ తందనాన రామాయణం జానపద బాణీలో పాడి, ఆ కాలంలో అందరి మన్ననలు పొందారని, తండ్రి స్ఫూర్తితో రుక్మాభట్ల శ్రీ రామలీల గేయ రామాయణాన్ని రచించి ఆయన జీవితం ఆ శ్రీరామునికే అంకితం చేశారని గుర్తు చేశారు. శ్రీ రామునికి అంకితమైన నరసింహస్వామిని సన్మానించుకోవడం సంతోషకరమన్నారు. శ్రీ రుక్మాభట్ల నరసింహస్వామి రామునికి అంకితమైన ఆయనకు పద్మశ్రీ ఎందుకు ఇవ్వరని, శ్రీరాముని కొందరు రాజకీయంగా వాడుకుంటున్నారని విమర్శించారు. నేటి సమాజంలో టెక్నాలజీ పెరిగి పాత తరపు వాళ్లను కొందరు చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ గేయాలకు ఆదరణ తగ్గిందని, దాదాపు 40 ఏళ్లుగా నిరంతరం రామనామాన్ని జపిస్తూ హరికథ గానం చేస్తూ.. ఆధ్యాత్మిక విషయాలను అవలీలగా అర్థం విప్పి చెబుతూ.. హిందూ సంస్కృతి, సంప్రదాయాల ధార్మిక పరిరక్షణకు పాటుపడు తున్నారన్నారు.వాగ్గేయకారులంటే మన అందరికీ అన్నమయ్య, త్యాగయ్య, రామదాసులు అని తెలుసనీ, బాల్యం నుంచి మనం పుస్తకాల్లో చదువుకున్నామన్నారు. శ్రీ రామలీల రామాయణాన్ని గేయ రూపంలో రాయడానికి 3, 4 ఏళ్ళు పట్టిందని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎన్నోచోట్ల గేయ రామాయణాన్ని పాడి ఆధ్యాత్మిక సేవలో తరిస్తున్నారని కొనియాడారు. ఇప్పుడు రుక్మాభట్ల వయస్సు 85 సంవత్సరాలని, ఈయనతో పాటు వీరి కుమారులైన సత్యనారాయణ శర్మ, కోదండ రామశర్మ వారసత్వంగా ఇదే గేయ రామాయణాన్ని చెబుతుండటం హర్షించదగిన విషయమన్నారు. అంతరించిపోతున్న కళలకు పునరుజ్జీవం చేసిన రుక్మాభట్ల నరసింహాశర్మ గురించి ఎంత చెప్పినా తక్కువే అని, ఆయన రాయడమే కాకుండా ఆయనే స్వయంగా ప్రచారం చేయడం హర్షించదగిన విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సర్కారు రాష్ట్రస్థాయిలో ఉగాది పురస్కారం లభించిందని, స్వర సాధన సంస్థ తరపున సిద్ధిపేటలో తన చేతుల మీదుగా స్వర్ణ కంకణ సత్కారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆధ్యాత్మిక సేవలో తరిస్తూ ఈ గేయ రామాయణంపైనే ఐదు దశాబ్దాలుగా కృషి చేస్తున్న రుక్మాభట్ల నరసింహాశర్మని గౌరవించుకో వాలని ఉద్దేశ్యంతో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస శర్మ కోరిక మేరకు శ్రీరాముడికే అంకితమైన ఆయన జీవితం శ్రీరామనవమి రోజున ఆయనకు సన్మానం సభ నిర్వహించుకోవడం సంతోషకరమైన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కవులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

నవతెలంగాణ-గజ్వేల్

మండలంలోని బయ్యారం గ్రామంలో మాజీ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణ మహత్సవం ఘపంగా నిర్వహించారు. శ్రీరాముని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి.. పెళ్లి పందిరి వేసి కళ్యాణానికి పుస్తెమెట్టెలు అందజేసి అంగరంగ వైభవంగా శ్రీరాములు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఏటా బయ్యారం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణం తిలకించారు.

వరంగల్ బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మెదక్‌డెస్క్/దుబ్బాక



ఈనెల 27న వరంగల్‌లో జరిగే కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ భారీ బహిరంగ సభకు దుబ్బాక నుంచి కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతీ మండలంలో ఒకరోజు ఆయా గ్రామాల నాయకులను ప్రజా ప్రతినిధులను కార్యకర్తలను పిలుచుకొని దిశా నిర్దేశం చేస్తానన్నారు. సమావేశం తేదీని త్వరలోనే ప్రకటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడాలి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రజల ఆర్థిక సమస్యలతో పాటు సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదీవే 35 వర్ధంతి సందర్భంగా గజ్వేల్ సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. రణదీవే దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ వారి సంఘాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి సాధించి పెట్టిన గొప్ప నాయకుడు అని అన్నారు. కార్మికుల సమస్యలతో పాటు ఆర్థిక సామాజిక సమానతలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ తన జీవితాన్ని పోరాటాలకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. దేశంలో జరుగుతున్న ఆర్థిక అసమానాలతో పాటు మతోన్మాదానికి వ్యతిరేకంగా రణదీవే స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు కలిసి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి, సందిటి రంగారెడ్డి, సిఐటియు గజ్వేల్ మండల నాయకులు కొమ్ము స్వామి సంగపురం యాదగిరి, సంతోష్ కుమార్, బచ్చలి కుమార్, గడ్డమీది యాదగిరి, మొగుళ్ల రాజు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుట్ర

నవతెలంగాణ-మర్కుక్



కేంద్ర బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తోందని కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్యగౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశంగౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి అన్నారు. మండల పరిధిలోని ఇప్పలగూడెం, చేబర్తి అంగడికిష్టాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు మంద నాగిరెడ్డి, ర్యాకం యాదగిరి, కాసుల గోవర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ మార్చాలని చూస్తోందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకోవా లన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోశమ్మ మాజీ చైర్మన్ బత్తుల మల్లేశ్ యాదవ్, పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,జితేందర్ రెడ్డి,మొండి బిక్షపతి, గోవర్ధన్ రెడ్డి, నర్సింలుయాదవ్,శంకర్ గుప్తా, క్రాంతి కుమార్, కృష్ణ, ఆనంద్, అనిల్, అరవింద్ తదితరులున్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రానికి చెందిన బొర్ర మైపాల్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.18 వేల చెక్కును మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్దిదారునికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, సుధాకర్ రెడ్డి, సతీష్, మహేష్, అజయ్ రెడ్డి, మల్లేశం, భాస్కర్, నాగిరెడ్డి, బాబు తదితరులున్నారు.

సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే..

నవతెలంగాణ-మర్కుక్



దేశంలో మొట్టమొదటి సారిగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని రాష్ట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన శిగురుపల్లి మల్లేష్ ఇంట్లో ఆదివారం రేషన్ సన్నబియ్యంతో చేసిన భోజనాన్ని అమె తిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, నాయకులు నాగరాజు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అజర్, కాంగ్రెస్ పాములపర్తి గ్రామాధ్యక్షులు క్రాంతి కుమార్, సమీర్, మాజీవార్డు సభ్యులు నాగరాజు, శేఖర్,నాయకులు తదితరులున్నారు.

పంచతంత్ర పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో శనివారం సాయంత్రం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ కోర్స్ పూర్తిచేసిన యూకేజీ విద్యార్థులతోపాటు ప్రైమరీ కోర్స్ పూర్తి చేసిన 5వ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను అందజేశారు. అనంతరం ది మాస్టర్ మైండ్ అకాడమిక్ మేనేజర్ డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలని కోరారు. ముఖ్య అతిథిగా వన్ లెర్న్ రీజినల్ మేనేజర్ రత్నకుమారి రుద్ర మాట్లాడుతూ.. ఒక గోల్ పెట్టుకుని విద్యార్థులు చదివితే ఎంచుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు.పాఠశాలలో నిర్వహించే వివిధ రోజువారి కార్యక్రమాల గూర్చి ప్రిన్సిపాల్ డి.శ్యామల విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డి.బాలకిషన్, శ్రీనివాస్, అవినాష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కన్నుల పండుగ్గా సీతారాముల కల్యాణం





నవతెలంగాణ-మర్కుక్

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని అంగడ కిష్టాపూర్, చేబర్తి, పాములపర్తి, మర్కుక్,కాశిరెడ్డి పల్లి, దామరకుంట, వరదరాజు పూర్ తదితర గ్రామాల్లో ఆదివారం సీతారాముల కల్యాణం అంత్యంత వైభవంగా జరిగింది. అంగడికిష్టాపూర్‌లో తాజా మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములుగౌడ్, ఉమామహేశ్వర ఆలయ చైర్మెన్ బల్లి శ్రీనివాస్ గుప్త, పాములపర్తిలో నాచారం ఆలయ చైర్మెన్ హరి పంతులు, కాశిరెడ్డిపల్లిలో అప్పాల శ్రీనివాస్, దామరకుంటలో గుండు శ్రీనుగోపాల శర్మల అద్వర్యంలో, సీతరాముల కల్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాల వితరణ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేబర్తి బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు గుండబట్ల వెంకట నర్సింహ శర్మ, కార్తీక్ శర్మ,శ్రీనివాస్ శర్మ, రాధపతి శర్మ, ప్రజా ప్రతినిధులు మాజీ జెడ్పీటీసీ యెంబరి రామచంద్రం, మాజీ ఎంపిటీసి గోలి నరేందర్, మాజీ సర్పంచ్ ఆశోక్, మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, కొండల్ రెడ్డి, నాయకులు పత్తి నర్సింలు, సింగం వెంకటేష్, సకినాల భాస్కర్ తదితరులున్నారు.

అలయన్స్ ఆధ్వర్యంలో మంచినీటి పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు మంచినీటిని పంపిణీ చేసినట్టు జిల్లా నూతన గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీతారాముల కళ్యాణం సందర్భంగా తలంబ్రాలు, పట్టు వస్త్రాలు అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోఇంటర్నేషనల్ కమిటీ చైర్మెన్ ఆత్మరాములు, సోమవనజ, సౌత్‌మల్టిపుల్‌పిఆర్‌ఓ బాల చంద్రం, జిల్లా రేణుక, నాగరాణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవలి అంబేద్కర్ సంఘం ఏకగ్రీవం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షులుగా మొండి బిక్షప తి, అధ్యక్షులు పొట్బోల్ల దాసు, ఉపాధ్య క్షులుగా ఇస్తారి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మొండి స్వామి, కోశాధికారిగా తుమ్మ కృష్ణ, మీడియా ఇంచార్జ్‌గా పొట్బోల్ల ప్రశాంత్, గౌరవ సలహా దారులుగా జి.మల్లేశం, ఎ. పరశు రాములు, ఎం.నర్సింలు, ఎస్.నవీన్, టి.పరశు రాములు కార్యవర్గ సభ్యులుగా టి ఐలయ్య, ఎం.రమేష్, బి.పరశు రాములు యు పరశురాములు, టి.బాలనర్సు, పి ప్రభాకర్, ఎస్.రవి, ఎ కరుణాకర్, ఎం. కరుణాకర్, పి.రాజు, కె.రాజులు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పొట్బోళ్ల దాసు మాట్లాడు తూ.. తన మీద నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచి అందరికీ న్యాయం చేస్తానన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆది వారం అందజేశారు. భైరి కుమార్‌కు రూ.30వేలు, దండుగుల ఈశ్వరవ్వకు రూ.60 వేలు, ఎలుగు మెట్ల కమ లాదేవికి రూ.40 వేలు, చేర్యాల కృష్ణహ రికి రూ.25వేల విలువ గల చెక్కులను అందజే శారు. త్వరితగతిన చెక్కుల మంజూరికి సహకరించిన మంత్రి పొన్నంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పున్నం సత్తయ్య, జిల్లా ఎస్సీసెల్ వైస్ ఛైర్మన్ చింతకింది శంకర్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు చెర్యాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి తిరుపతి, నాయకులు గట్టు శ్రీనివాస్, పున్నం యాదయ్య, తాడిశెట్టి బాలయ్య, జంగం యాదయ్య, పిల్లి మహేందర్, ప్రకాష్, తోట శంకర్, శివరాత్రి తరుణ్, సాంబరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పనిచేసిన వ్యక్తికి మొదటి స్థానం



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రజల కోసం పరితపించే నాయకుడు.. ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి, ఎమ్మెల్యేల పని తీరులో రాష్ట్రం లోనే నంబర్ వన్ ఎమ్మెల్యేగా హరీశ్ రావు రావడం సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ అన్నారు. ఈ మేరకు ఆదివారం హరీశ్‌రావును శాలువా తో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

సోమిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-నంగునూరు



మండలంలోని గట్ల మల్యాల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మర ణించాడు. ఈ విషయం తెలిసి ఎడ్ల సోమిరెడ్డి కుటుంబాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీరామ నవమి ఉత్సవాలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని ముభార స్పూర్ గ్రామంలో శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవోపేతంగా జరిగాయి. శ్రీ రాజేశ్వర శర్మ పంతులు ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ ఆలయం వద్ద శ్రీ సీతారామచంద్ర స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ బోటుక తిరుపతి మాట్లాడుతూ.. శ్రీ సీతారామాల కళ్యాణం ప్రతి సంవ త్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాలపల్లి లక్ష్మణ్, జక్కుల యాదగిరి, చక్రపాణి, కొంగరి రాజు, పంజా సుధాకర్ పాల్గొన్నారు.

లింగుపల్లిలో అన్నదానం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు గుడ్డిగారి మల్లేశం రమేష్ బిక్షపతి, శంకరయ్య రాజయ్యతో పాటు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పెద్దమలని సాయికుమార్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

బీజేపీ ఆవిర్భావం సందర్భంగా జెండావిష్కరణ

నవతెలంగాణ-సిద్దిపేట

బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కార్యాలయంలో పార్టీ శ్రేణులతో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ.. పార్టీని ముందుకు నడపించడమే కాకుండా, దేశాన్ని కూడా అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వంగ రాంచంద్ర రెడ్డి, దూది శ్రీకాంత్ రెడ్డి,కొత్తపల్లి వేణు గోపాల్, గుండ్ల జనార్దన్, గోనె మార్కండేయులు, బందారం కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మహిళా నాయకురాలు సుమతి చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచుకొని సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ మాదాడి జశ్వంత్ రెడ్డి, ఉప్పల మధుసూదన్, రామచంద్రరావు, సిల్వేరు జనార్ధన్, దేవేందర్, బండారు మహేష్, పెంద్యాల శ్రీనివాస్, పాలకొల్లు వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మున్సిపల్ పరిధిలోని బీజేపీ నాయకులు మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేపట్టారు.

నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రమైన మర్కుక్‌లో బీజేపీ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య, బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డిలు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే దేశం అన్ని రంగాల్లో ముందుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు రమేష్ గుప్తా, బీజేవైఎం మండలాధ్యక్షులు పంజాల మధు గౌడ్, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ శంకర్ రెడ్డి, కొమురయ్య, శ్రీకాంత్ రెడ్డి, సుర్వీ కృష్ణమూర్తి తదితరులున్నారు.

నవతెలంగాణ-నంగునూరు : మండలంలోని సిద్ధన్నపేట, మగ్దుంపూర్ గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు వాసర యాదమల్లు, పరకాల తిరుపతి రెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి, పంగ నర్సింహ్మారెడ్డి, మంత్రి కొమురయ్య, అన్న రాజయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. చిన్నారులు, వృద్ధులకు పం డ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు తిరుపతి, కత్తుల పరమేశ్వర్ రెడ్డి, చిలుకల తిరుపతి రెడ్డి, అచ్చిన రవి, కొలుపుల అశోక్, నాయకులు బెండల రాజ లింగం, జాప అంజయ్య, మయోజు రాజయ్య,బండారు భూపతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్ : నారాయణరావుపేట మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షులు పొన్నాల బాబు పార్టీ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు స్వామినాథ్, గ్రామ శాఖ అధ్యక్షులు మునిగల స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, భూమయ్య రమేష్, కుమార్, బిక్షపతి, రమేష్, సుధాకర్, అశోక్, మహేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని వేచరేణి గ్రామంలో బీజేపీ జెండాను ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కాల్వ మహేష్, నాయకులు రాళ్ల బండి తిరుపతి, బండారి ఐలమల్లు, యాసరేణి శ్రీనివాస్, తౌట సురేష్, రాళ్ల బండి ఉదయ్, తరిగొప్పుల రాజు, తుప్పతి కుమార్, రాళ్ల బండి సద్గుణ చారి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్ : మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో బీజేపీ గ్రామ అధ్యక్షుడు కేశబోయిన ఆంజనేయులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా మరియు అప్పాయిపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్,గణేష్ పరమేశ్వర్, ప్రశాంత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : మండలంలోని మునిగడప, గొల్లపల్లి జగదేవపూర్, ధర్మారం, లింగారెడ్డిపల్లి, అలీరాజ్‌పేట్, తీగుల్ తదితర గ్రామాల్లో బీజేపీ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్ పటేల్, కిసాన్ మోర్చా కార్యదర్శి లంబ నాగరాజు మండల ఉపాధ్యక్షులు, హరికృష్ణ చారి, సుధాకర్, యాదగిరి, మండల కార్యదర్శి , మల్లేశం, వెంకటేశం యాదవ్, కరుణాకర్, కిసాన్ బీజేవైఎం అధ్యక్షులు, రాజకుమార్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్ : మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు 210 బూత్ అధ్యక్షులు గోపాల్ యాదవ్ సమక్షంలో బీజేపీ నాయకులు వడ్డేపల్లి ప్రసాద్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ నాయకులు కొలుపుల నరేందర్, శ్రీరామ్ కృష్ణ, కదుల్ల దేవేందర్, తలారి రాజు, మెతుకు కరుణాకరు, ఎల్ల మధు, పూదరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : మండలంలోని తుక్కాపూర్, వెంకటరావుపేట, తొగుట, కాన్గల్ గుడి కందుల, ఎల్లారెడ్డి పేట తదితర గ్రామాల్లో బీజేపీ నాయకులు జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు.

నవతెలంగాణ-దుబ్బాక : దుబ్బాక పట్టణ కేంద్రంలోని 15వ వార్డులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ చింత సంతోష్ లతో కలిసి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుభాష్ రెడ్డి,గాజుల భాస్కర్, గవ్వల రమేష్,బోయ రాజశేఖర్, రమేష్ రెడ్డి, ఆస రాజు, మనోజ్, నిహాల్, రాజు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణోత్సవం

నవతెలంగాణ-సిద్దిపేట

శ్రీరామనవమి సందర్భంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఆదివారం వివిధ ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగ్గా జరిపారు. ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి వైభవంగా వేడుకలు జరిపారు.

సిద్దిపేట పట్టణంలోని 23వ వార్డులో గల శ్రీ యోగ లింగేశ్వర ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి సంద ర్భంగా జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్ : హుస్నాబాద్ పట్టణం లోని శివాజీనగర్ హనుమాన్ దేవస్థానంలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సి పల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న సీతారా మచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, పొట్లపల్లి, మాలపల్లి, గాంధీనగర్, రాములపల్లి, నాగారం పోతారు ఎస్ తో పాటు తదితర గ్రామాల్లో శ్రీరామనవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తోడేటి రమేష్, బత్తుల మల్లయ్య, దుంద్రా భారతి జనార్దన్, గంగం మదన్మోహన్ రెడ్డి,సునీత శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : సిద్దన్నపేటలోని పాటిమీది భక్తాంజ నేయ ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ్గా జరిగింది. నంగునూరులోని తోకలకొండపై వెలసిన సీతారామ ఆలయంలో శ్రీరామ కళ్యాణం వేడుకగా నిర్వ హించారు. బద్దిపడగలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయ ప్రాంగ ణంలోని శ్రీ సీతారామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మగ్దుంపూర్‌లోని హనుమాన్ ఆలయంలో, ఖాతా లోని మహాదేవి స్వామి గుట్టపై కళ్యాణోత్సవం కనుల పండుగగా జరిగింది. పాలమాకుల, కోనాయిపల్లి, వెంకటాపూర్, రాజగోపాలపేట, ముండ్రాయి, అక్కెనపల్లి, ఘణపూర్, కొండం రాజు పల్లి, గట్ల మల్యాల, దర్గపల్లి, మైసంపల్లి, నాగరాజు పల్లి, ఖానాపూర్, అంక్షాపూర్ వెంకటాపూర్ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అన్న ప్రసాద వితరణ చేశారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో సందడి నెలకొంది. మాజీ ప్రజా ప్రతినిధులు, భక్తులు పురోహితులు,ఆలయ నిర్వాహకులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని గట్లమల్యాల గ్రామంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పుణ్య దంపతులైన సీతారాముల శుభాశీస్సులతో అందరి మనసులు ఎప్పుడూ మంచి ఆలోచనలతో ఉండాలని ఆశిస్తూ అందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, రంగు వెంకన్న, ఇంగా నరేశ్, వర్కోలు రమేశ్,తిరుపతి, సతీశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవాలను సిద్దిపేటఅర్బన్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బక్రిచెప్యాల గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ ఉత్సవానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ హాజరై కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..

నవతెలంగాణ-వర్గల్ : మండలంలోని నాచారం శ్రీ లక్ష్మినరసింహ స్వామి క్షేత్రంలోని శ్రీ సీతారామ ఆంజనేయ స్వామివారి ఆలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత గంప శివకుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి వారి కల్యాణ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథా ఆచార్యులు, రమేష్ శర్మ, గోపాల కృష్ణ శర్మఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : శ్రీరామనవమి శుభ సందర్భంగా గజ్వేల్‌లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో ఆదివారం 50కోట్ల లిఖిత శ్రీరామ నామాలతో అద్దాల మందిరంలో కొలువైన శ్రీ సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి అలంకరించారు. రామనామ స్మరణతో ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ.. రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందని, ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. రామకోటి వ్రాయని వారు శ్రీరామనవమి నుండి ప్రారంభించాలని కోరారు.

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్ : ప్రజ్ఞాపూర్ రామాలయం వద్ద ఆదివారం జరిగిన సీతారాముల కల్యాణోత్సవానికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్.సి రాజమౌళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని బండారు ఫణిందర్‌రావు దంపతులు నిర్వ హించారు. కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండారు రామ్మోహన్ రావు, బండారు రాంప్రసాద్ రావు, కౌన్సిలర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట : మండలంలోని కుందన్‌వానిపల్లి గ్రామంలో శ్రీరామనమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు లింగంపల్లి సారయ్య, బాలవ్వ దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమం జరిగింది. అనంతరం రూ.15వేల విలువగల పుస్తెమెట్టెలను వారు శ్రీరామ కళ్యాణానికి అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతీయేడు శ్రీరామ కళ్యాణాన్ని నిర్వహిస్తాన న్నారు. గతేడాది విగ్రహాలను ఇప్పించానని, ఈసారి పుస్తెమెట్టెలను అందించానన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మండలంలోని అంతకపేటలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. డప్పు చప్పుల మధ్య ఊరేగింపు చేసి కళ్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని అయా గ్రామాల్లో సీతరాముల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగ్గా జరిపారు. మండల కేంద్రంలోని గ్రామ ప్రజలు కోలాటా మాడుతూ సీతరాముల ఉత్సవ విగ్రహాలతో వైభోవపేతంగా శోభయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయం వద్ద పండితులు వేదమంత్రాలతో సీతరాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

మండల పరిధిలోని రేగులపల్లి అనుబంధ గ్రామం మల్లంచెరువులో సీతరాముల కళ్యాణోత్సవాన్ని స్థానికులు వైభవంగా నిర్వహిం చారు. ప్రప్రథమంగా సీతరాముల కళ్యాణోత్సవం నిర్వహించు కున్నామని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

మండల పరిధిలోని గుండారం గ్రామంలో నిర్వహించిన సీతరాముల కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొని దర్శించుకున్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్ : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో శ్రీ సీతారాముల కళ్యాణమహోత్సవం అయ్యవారి వెంకటేశ్వర పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి కళ్యాణ మహోత్సవంలో దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ దీప్ దంపతులు.. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కాగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణానికి ప్రతీయేటా ఆనవాయితీగా దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగుతుంది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. నూతన ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణానికి సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆది మహేష్, పులిగారి స్వామి, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, ఆది శివరాములు, మాదంశెట్టి ఆనందం, మాధముశెట్టి భద్రయ్య, బుద్దా రమేష్,రాజు పులిగారి తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పట్టణంతోపాటు మండల పరిధిలోని గ్రామాలలో సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో పూజారి రాజు స్వామి కల్యాణం నిర్వహించగా విగ్రహదాత తడక లింగమూర్తి దంపతులు, రాంప్రకాష్ దంపతులు కళ్యాణ కర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సుమారు200 మంది భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కమలాయపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణంలో పేర్ని రాజు సౌమ్య దంపతులు, రాగుల స్వామి కవిత దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి,ఓరుగంటి అంజయ్య, ఓరుగంటి శంకర్, శనిగరం ఎల్లం, తిరుపతి, ప్రశాంత్, రాజేష్, స్వామి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్ : శ్రీరామనవమి వేడుకలు కొండపాక మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కొండపాక, కుకునూరుపల్లి పురాతన రామా లయంలో సీతారామ కళ్యాణ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. భద్రాచలంలో జరిగే విధంగా కొండపాక రామాలయంలో సీతారామ కళ్యాణం కమనీయంగా అర్చకులు వేదమంత్రోత్సవాల మధ్య నిర్వహించారు. దేవస్థాన కమిటీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి సీనియర్ నాయకుడు అనంతుల శ్యామ్మోహన్, మాజీ సర్పంచ్ చిట్టి మాధురి, రామకృష్ణారెడ్డి లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఇక్కడ ఈనెల 14 వరకు ప్రతిరోజు కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే మండలంలోని దుద్దెడలో గడి మైసమ్మ దేవాలయం వద్ద గొల్లపల్లి రమేష్ శర్మ గొల్లపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహదేవ్ గౌని శ్రీనివాస్ దేశాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కుకునూరుపల్లి రామాలయంలో జరిగే కళ్యాణ వేడుకలకు స్థానిక మాజీ సర్పంచ్ దంపతులు పోల్కంపల్లి జయంతి నరేందర్ పట్టు వస్త్రాలు తలంబ్రాలను సమర్పించారు.

మర్పడగ ఆంజనేయ స్వామి దేవాలయంలో మర్పడగ క్షేత్ర నిర్వాహకులు హరినాథ శర్మ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం జరిగి ంది. దుద్దెడ వెంకటేశ్వర ఆలయం, సిరసనగాండ్ల వేణుగోపాల స్వామి ఆలయం, ఆరేపల్లి, విశ్వనాథపల్లి, రవీంద్ర నగర్, బందారం తదితర గ్రామాల్లోని ఆంజనేయ స్వామి దేవాలయాల్లో సీతారామ చంద్ర స్వామి కళ్యాణం భక్తుల మధ్య వైభవంగా జరిగాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

నవతెలంగాణ-తొగుట : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ్గా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ సీతారామ చంద్ర స్వామిల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, అనంతరం అభిషేకం, కళ్యాణో త్సవం, ఒడిబియ్యం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

నవతెలంగాణ-మెదక్‌డెస్క్ : మిరుదొడ్డి మండలంలోని లింగుపల్లి, మిరుదొడ్డి, ధర్మారంతో పాటు పలు గ్రామాల్లో శ్రీరామ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ధర్మారం గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ఓడిబియ్యాన్ని భక్తులు సమర్పించారు. కళ్యాణ అనంతరం తీర్థ ప్రసాద వితరణతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవతెలంగాణ-కొమురవెల్లి : మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని సందర్శకులు కన్నుల పండుగ్గా వీక్షించారు. మల్లన్న ఆలయ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. గ్రామాలలో స్వామి వారి కళ్యాణ అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగాయి.

నవతెలంగాణ-దుబ్బాక : శ్రీరామనవమి సందర్భంగా దుబ్బాక పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో మున్సిపల్ తాజా మాజీ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,18 వ వార్డు ప్రజలు,పలువురు పాల్గొన్నారు.






















మండల కేంద్రంలో బోరు మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-అక్కన్నపేట



మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక నిధులతో బోరు వేసి మోటార్ బిగించినట్టు బీజేపీ మండలాధ్యక్షుడు రామంచ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, గుర్రాల లక్ష్మారెడ్డి, రాంగోపాల్ రెడ్డి హాజరై మోటార్ ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని ప్రతీ గ్రామానికి బండి సంజయ్ ప్రత్యేక నిధులు కేటాయిస్తు న్నారన్నారు. అక్కన్నపేట మండల కేంద్రానికి అక్కన్నపేట, గొల్లకుంట, మంజ నాయక్ తండా, కన్నారం, అంతకపేట మొత్తం ఆరు బోర్లు మంజూర య్యాయన్నారు. మండ ల ప్రజల దాహార్తిని తీర్చేందుకు, కేంద్ర మంత్రి సహకా రం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య్క కమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ నరేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెసరు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆది జాంబవ గ్రామ కమిటీ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-నంగునూరు



ఆది జాంబవ నంగునూరు గ్రామ కమిటీ నూతన ఎన్నికలు ఆదివారం నంగునూరు మండల కేంద్రంలో జరిగాయని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి బాల్‌రాజు తెలిపారు. అధ్యక్షులుగా దేవులపల్లి భూమయ్య ఉపాధ్యక్షులుగా దేవులపల్లి హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి నరేశ్, కోశాధికారిగా దేవులపల్లి గణేష్, కార్యవర్గ సభ్యులుగా దేవులపల్లి బాలరాజు, దేవులపల్లి రాజయ్య, పెరుమణి వెంకటయ్య,సిద్దిపేట రాజు, మచ్చ చిన్న కనకయ్య, పెద్ద భూమయ్య దొమ్మాట కిష్టయ్య, దేవులపల్లి శ్రీకాంత్ లు ఎన్నికయ్యారు. కుల పెద్దలు, సభ్యులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధి కోసం పాటుపడుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు యాదయ్య, సిద్దయ్య, బాలరాజు, దేవులపల్లి బిక్షపతి, ఐలయ్య, దేవులపల్లి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 07 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

శ్రీరామనవమి వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ- జోగిపేట

శ్రీరామనవమి సందర్భంగా జోగిపేటలోని పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద అందోల్ జోగిపేట మున్సిపల్ 17 మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ్మ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రికి చిట్టిబాబు దంపతులు శాలువాతో సన్మానించారు. అనంతరం వీర హనుమాన్ దేవాలయం, సీతారాముల దేవాలయంలో జరిగిన కళ్యాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, తహసిల్దార్ విష్ణు సాగర్, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య, మాజీ సర్పంచ్ ఎస్. కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, పట్లోళ్ల ప్రవీణ్, రంగా సురేష్, శరత్ బాబు, మాజీ ఎంపిటిసి డీజీ వెంకటేశం, డైరెక్టర్ చిట్యాల మధు, రాజశేఖర్, గోహెర్ అలీ, అబ్బాస్ అలీ, చోటు ఖాన్, లక్ష్మణ్, సత్యం, యాదయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని గ్రామాల బయట ఉన్నొ దేవాలయాలను ఎంచుకొని హుండీలను పగలగొట్టి చోరీలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆదివారం ఎస్సై మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల, కానుకుంట, రాంరెడ్డి బాయ్, నల్లవల్లి పరిసర ప్రాంతంలో ఉన్న దేవాలయాలను ఎంచుకొని మెదక్ జిల్లా శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన షేక్ ఫయాజ్, చాపల సంజీవ్‌లు గ్రామాలలో ఉన్న దేవాలయాలను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు సిసిఎస్ పోలీసులు గుమ్మడిదల పోలీసులతో కలిసి వారిని అరెస్టు చేసి విచారించగా వారు ఎక్కడెక్కడ దొంగతనానికి పాల్పడ్డారో వివరించినట్లుతెలిపారు. వారి నుండి నగదు రూ.25వేలు స్వాధీనం చేసుకొని దొంగతనానికి వాడిన వాహనం మొబైల్స్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. షేక్ ఫయాజ్‌పై 33 దొంగతనం కేసులు, చాపల సంజీవ్‌పై 26 దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న వారిలో కానిస్టేబుల్స్ కిషోర్ కుమార్ సికిందర్ సాయి వర్ధన్ రెడ్డి అద్వైత రెడ్డి సంతోష్ తదితరులు ఉన్నారు

మనోహరాబాద్ మండల ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షునిగా జొన్నోజి రామాచారి



నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా కాళ్ళాకల్‌కు చెందిన జొన్నోజు రామాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మనోహరాబాద్ మండల ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశాన్ని గౌరవ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యుల ఏకగ్రీవంతో మండల ఎన్నికలను నిర్వహించారు. ఇందులో ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా జొన్నోజు రామాచారి (సాక్షి), ఉపాధ్యక్షులుగా జి. రమేష్‌యాదవ్ (ప్రజా జ్యోతి), భరత్ (వెలుగు), ప్రదాన కార్యదర్శిగా రాగిశెట్టి శ్రీనివాస్ (నవతెలంగాణ), కోషాదికారులుగా వీరబోయిన శివకృష్ణ (ప్రజాపక్షం), నరాల శ్రీకాంత్ (దిశ), సలహాదారులుగా ఎలిమె వెంకటేష్ (వార్త), వీరబోయిన మహేష్ (తెలంగాణ కేసరి), శికృష్ణాగౌడ్ (నగర నిజం), ఆర్గనైజర్‌గా సీహెచ్.నరేష్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శులుగా తిగుల్ల శ్రీకాంత్ (నమస్తే తెలంగాణ), చందుగౌడ్ (సిద్దిపేట టైమ్స్), సంయుక్త కార్యదర్శిగా శ్రవన్ (టీజీఎన్ ఛానల్), కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్‌చారి (ఈనాడు), నర్సింహ్మ (మన తెలంగాణ), వీరబోయిన పృథ్వీరాజ్ (జనం న్యూస్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని గౌరవ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్ శాలువాలతో సన్మానించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పత్రికా పరంగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

గజ్వేల్ నియోజకవర్గం బిఎస్పీ అధ్యక్షులు కొమ్ము చంద్రం

నవతెలంగాణ-మెదక్ డెస్క్



తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన దాసరి యాదగిరి (40) గత నెల 30న మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులకు ఆదివారం బీఎస్పీ తరఫున నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేశారు. చేశారు. యాదగిరి కుటుంబ సభ్యులు నివాసం ఉంటున్న ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో, నివాసయోగ్యం కానీ పెంకుటిల్లులో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. మృతుని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బీఎస్పీ అధ్యక్షులు కొమ్ము చంద్రం, తూప్రాన్ మండల నాయకులు శ్రీనివాస్, నరేష్, బుగ్గ స్వామి, పర్స సాయికుమార్, మధుసుధన్ ,జువ్వ నర్సింలు,క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

దాతను సన్మానించిన నేతలు

నవతెలంగాణ -శివ్వంపేట :



మండల కేంద్రమైన శివ్వంపేటలోని పురాతన శ్రీకోదండ రామాలయంలో నిర్వహించే రాములోరి జాతర ఉత్సవాలకు వినియోగించుకునే స్వామివారి పల్లకి సేవను శివ్వంపేటకు చెందిన విశ్రాంత ఉద్యోగి శేరిపల్లి రాములు తన స్వంతంగా ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. శ్రీకోదండ రామస్వామి ఆలయానికి తనవంతు సహకారంగా స్వామివారి పల్లకి సేవను అందించిన దాత శేరిపల్లి రాములును నేతలు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్ర స్వామి ఆశీస్సులు రాములు కుటుంబంపై ప్రతి నిత్యం ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బాసంపల్లి రామగౌడ్, వంజరి కొండల్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామకమిటీ లక్ష్మీనర్సయ్య, కములయ్య గారి లక్ష్మీనారాయణ, దొడ్ల అశోక్, ముద్దగల్ల రాజు, గౌడ సంఘం మండల అధ్యక్షులు కొడకంచి రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు, నగదు సెల్ ఫోన్లు స్వాధీనం

నవతెలంగాణ-నార్సింగి



పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసిన సంఘటన మండల పరిధి గ్రామమైన నర్సంపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. నర్సంపల్లి గ్రామ పరిధిలోని ఎల్క చెరువు వద్ద ఎండీ ఆజంకు చెందిన వ్యవసాయ పొలం వద్ద మామిడి చెట్టు కింద పేకాట ఆడుతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేశామని ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు. రెండు గ్రూపులుగా విడిపోయి ఐదుగురు జట్టుగా ఏర్పడి మొత్తం పది మంది పేకాట ఆడుతుండగా దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. పేకాట ఆడుతున్న ఎండీ నయీముద్దీన్, షేక్ ముఖ్తార్, షేక్ సికిందర్, ఉడుత సుధాకర్, బొమ్మగారి నాగరాజు, రాధా కిషన్ రమణ, ఎండీ నవాజ్, ఎండీ ఫక్రుద్దీన్ పటేల్, ఉడుత సంజీవ్, ఎండీ షబ్బీర్‌లను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.31120లు, పేక ముక్కలు, పేకాట రాయుళ్ళకు చెందిన 10 సెల్ ఫోన్లను జప్తు చేశామని తెలిపారు. ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు. .

సీత రాముల కళ్యాణం కమనీయం















నవతెలంగాణ-గుమ్మడిదల

వైభవంగా భారీ ఏర్పాట్లతో గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, నల్లవల్లి, కానుకుంట, రామ్ రెడ్డి బాయ్, తదితర గ్రామాల్లో ఆదివారం సీతారాముల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు సీతారాముల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో శావలో పెట్టి ఊరేగింపు చేశారు స్వామివారి సేవకు మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని మంగళారతులతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దేవాలయ సన్నిధికి తీసుకువెళ్లి స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు దాతల సహకారంతో అన్నదానం ప్రసాద వితరణ కావించారు. స్వామి వారి కళ్యాణం తిలకించడానికి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మనూర్ మండలాల పరిధిలోని గ్రామాలలో శ్రీ రామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల ప్రజలు హనుమాన్ మందిరం వద్ద కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించి, అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తి ప్రవచనాలు కీర్తనలు భజన భక్తి శ్రద్దలతో ఉత్సవాలను నిర్వహించారు.

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి తీర్థాల రామకృష్ణ, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, భజరంగ్ దళ్ సభ్యులు, గ్రామ ప్రజలు, శ్రీరామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామం, రాఘవేంద్ర కాలనీ, లింగమయ్య కాలనీ, టైలర్స్ కాలనీ, సెంథన్ గ్రీన్ హోమ్స్, పటేల్‌గూడ గ్రామం, హరివిల్లు టౌన్‌షిప్ తదితర ప్రాంతాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ , సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "సీతారాముల దివ్య కళ్యాణాన్ని తిలకించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పుణ్యదంపతులైన సీతా రాముల ఆశీస్సులతో అందరి జీవితాల్లో శాంతి, సంపత్తి, సంతోషం వెల్లివిరియాలని కోరుకున్నారు.

మండే మార్కెట్ ఆవరణలో..

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మండే మార్కెట్ ఆవరణలోని లక్ష్మీ గణపతి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీతారాముల వారి కళ్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కళ్యాణ మహోత్సవానికి వివిధ కాలనీ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్‌తో పాటు పలువురు ముఖ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీ రామనవమి సందర్భంగా ఇందిరకాలనిలో వైభవంగా సీతారాముల కళ్యాణం.శ్రీశ్రీశ్రీ పబ్బ ఆంజనేయ స్వామి సహిత ఉమామహేశ్వర స్వామి దేవాలయం ఇందిరా కాలనీలో శ్రీ రామ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ పూజారి మీనా నాథ్ శర్మ , హనుమాన్ మందిర్ కమిటీ , యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

శ్రీరామ నవమిని పురస్కరించుకుని ఆదివారం కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల్లో ని రామాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాల్లో సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పైతర గ్రామంలోని ప్రసిద్ధ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో బజరంగ్దళ్ కమిటీ సభ్యులు రాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సీతారాముల వారికి యాబన్న గారి దివ్య రవితేజ రెడ్డి, సోమన్న గారి సమరసింహారెడ్డి శ్వేత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి కళ్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండలంలో వివిధ గ్రామాలలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. నార్సింగి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, శేరిపల్లి లో హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించిన భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. సీతారాముల కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన ప్రసాదాన్ని ప్రజలు స్వీకరించారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం













నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగనాథ్ పాల్గొని మాట్లాడారు. బీజేపీ 1980 ఏప్రిల్ 06 స్థాపించబడి అంచలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అత్యధికంగా సభ్యత్వం గల పార్టీగా సుమారు 18 కోట్ల పైగా సభ్యత్వాన్ని కలిగి ఉందన్నారు. దేశంలో అత్యధిక రాష్ట్రాలలో అధికారంలో ఉందన్నారు. ప్రపంచలోనే భారత దేశం అన్ని రంగాలలో అభివృద్ధిచెందుతుందన్నారు. బీజేపీ కార్యకర్తలు పార్టీ క్రమశిక్షణతో సమాజంలో సమాజ సేవ కోసం, దేశభక్తి కోసం పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ర్యాంరెడ్డి, రామన్న, మల్లికార్జున స్వామి,సిద్ధప్ప, సుధాకర్ రెడ్డి, సుధాకర్, సంతోష్, సుదర్శన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దేవరాజు, సంజు కుమార్, నాగయ్య స్వామి, సునీల్ కుమార్, భీంషా, మహేష్ రెడ్డి,నగేష్,అనిల్, ఓంకార్, మల్ రెడ్డి, దత్తాత్రి, అశోక్, అంజప్ప, ప్రభు, శ్రీమంత్, సంగమేశ్వర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్యకర్తలు పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి కోరారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తలందరూ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని, నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించే విధంగా అందరు కష్టపడాలని కోరారు. ఎందరో కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేసే దేశంలో అధికారంలోకి వచ్చామని వారి సేవలు మరువలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్‌రావు, రాజశేఖర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, ద్వారక రవి, నరేన్ దేశ్పాండే, మీనా గౌడ్, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, బాల మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని హనుమాన్ చౌరస్తా వద్ద బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్. ప్రభాకర్ గౌడ్, జగదీశ్వర్, నియోజకవర్గ నాయకులు జె . ప్రభాత్ కుమార్, అందోల్ జోగిపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు గాజుల నవీన్, పులుగు గోపాలరావు, ఉల్వల వెంకటేశం, గాజుల అనిల్, టౌన్ అధ్యక్షులు శివశంకర్, నాయకులు కడల రాములు, వెంకటేశం, సుజిత్, పాపయ్య, రాజు, నర్సింలు, హరీష్, రమేష్, రవి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్దా మనూర్ మండలాకేంద్రాలలో పాటు పలు గ్రామాలలో ఆదివారం బీజేపీ జెండావిష్కరణ చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు రమేష్ కె ఈశ్వరప్పలు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగశెట్టి పటేల్ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

తూప్రాన్ మున్సిపల్, పడాల పల్లిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ నేతృత్వంలో జెండా ఎగురవేసి, పార్టీ చరిత్ర, విజయాలపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.తన ప్రసంగంలో జానకిరామ్ 1980లో ఆవిర్భవించినప్పటి నుండి బిజెపి ప్రయాణాన్ని హైలైట్ చేశారు. జాతీయవాదం, అభివృద్ధి, సుపరిపాలన పట్ల దాని నిబద్ధతను నొక్కి చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ సంస్థగా పార్టీని నడిపించిన నాయకత్వాన్ని ఆయన ప్రశంసించారు. పార్టీ కార్యకర్తలు బిజెపి ఆదర్శాలకు అంకితభావంతో ఉండాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ ,బిజెపి సీనియర్ నాయకులు జమాల్ పూర్ నర్సోజి ,నరసింహారెడ్డి ,తాటి విఠల్ రాష్ట్ర కౌన్సెల్ సభ్యులు సంకి యాదగిరి, వి.రమేష్ గౌడ్, కె.మధుగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు పోతరాజ్ నాగరాజు, మధుసూధన్, పట్టణ ప్రధాన కార్యదర్శి, పోతరాజు శరత్ సంపత్ గౌడ్, మహిళా మోర్చా ప్రెసిడెంట్ లక్ష్మి , బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మన్నా సాయి, బూత్ ప్రెసిడెంట్ వంగలి నవీన్ ,రాము, వెంకట్ పాల్గొన్నారు.స్థానిక పార్టీ సభ్యులు, మున్సిపల్ అధికారులు మరియు ఉత్సాహభరితమైన మద్దతుదారులు,తదితరులు హాజరయ్యారు.

నవతెలంగాణ-మనోహరాబాద్



భారతీయ జనతాపార్టీ ఆవిర్భా దినోత్సవాన్ని ఆదివారం మనోహరాబాద్ మండలంలో పార్టీ నాయకులు పతాకాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాళ్ళాకల్, మనోహరాబాద్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, రామాయిపల్లి, పోతారం, లింగారెడ్డిపేట, పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్, రాష్ట్ర నాయకులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, నరేందర్ చారి, కూచారం మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, ఐలేష్‌యాదవ్, మురళి, మల్లేష్, నరెందర్, రాజు, దుర్గేష్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచెడు

బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిలిపిచేడు మండల కేంద్రంలో ఆదివారం నాడు బిజెపి మండల అధ్యక్షుడు నాగేష్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ,వెంకటేశం, బూతు అధ్యక్షుడు మైపాల్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..